www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 163 | బుధవారం | 09, ఏప్రిల్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసాచారి ॥

**విలేకరులు కావలెను:**



వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణాలోని అన్ని జిల్లాల బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్స్ మరియు నియోజక వర్గాల నుండి పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183

# 10 నుంచి రిజిస్ట్రేషన్లకు
# స్లాట్ బుకింగ్ విధానం

- ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు
- చట్టసవరణతో డబుల్ రిజిస్ట్రేషన్‌కు చెక్
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలకు సమర్థవంతంగా సులువుగా, వేగవంతంగా, పారదర్శకంగా, అవినీతిరహితంగా మరింత మెరుగైన సేవలను అందించేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునీకరిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఇందులో భాగంగానే డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ కోసం గంటల తరబడి నిరీక్షించే పనిలేకుండా కేవలం 10 నుంచి 15 నిమిషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకురాబోతున్నామని మంగళవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించారు. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు గాను మొదటి దశలో ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈనెల 10వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలులోకి తీసుకురాబోతున్నామని ప్రకటించారు.

హైదరాబాద్‌లోని ఆజంపుర, చిక్కడపల్లి, సంగారెడ్డి జిల్లా సదాశివపేట, మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్, వల్లభ్ నగర్, రంగారెడ్డి జిల్లా శంషాబాద్, సరూర్ నగర్, చంపాపేట్, పెద్దపల్లి జిల్లా రామగుండం, ఖమ్మం జిల్లా కూసుమంచి, ఖమ్మం (R.O), మేడ్చల్ (R.O), మహబూబ్ నగర్ (R.O), జగిత్యాల, నిర్మల్, వరంగల్ ఫోర్ట్, వరంగల్ రూరల్, కొత్తగూడెం, ఆర్మూర్, భువనగిరి, చౌటుప్పల్, నాగర్ కర్నూల్ మొత్తం 22 చోట్ల ఈ కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.

సబ్ రిజిస్టార్ కార్యాలయంలో ఒకేరోజు ఒకే సమయంలో ఎక్కువ దస్తావేజులు రిజిస్ట్రేషన్ కోసం సమర్పించడం వలన జరిగే జప్యాన్ని నివారించడానికి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ రోజు వారి పని వేళలను 48 స్లాట్లుగా విభజించడం జరిగిందన్నారు.

ప్రజలు నేరుగా registration.telangana.gov.in వెబ్-సైట్ ద్వారా తమకు అనుకూలమైన తేదీ, సమయానికి స్లాట్ బుక్ చేసుకుని ఆ రోజు నిర్దేశించిన సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని వెంటనే వెళ్లిపోవచ్చన్నారు.

స్లాట్ బుక్ చేసుకోనివారికోసం ఏదైనా అత్యవసర సందర్భాలలో ప్రతిరోజు సాయంత్రం 5 నుంచి 6 గంటల వరకు, ఐదు వాక్ ఇన్ రిజిస్ట్రేషన్లను అనుమతిస్తారని, నేరుగా కార్యాలయానికి వచ్చిన వారికి ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్ పద్ధతిలో దస్తావేజులు స్వీకరిస్తారని తెలిపారు.

## భారతీయ విద్యార్థులపై మరో బాంబు

- ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్(ఒపిటి) రద్దు చేసే లక్షంతో అమెరికా పార్లమెంట్‌లో బిల్లు
- గ్రాడ్యుయేషన్ తరువాత మూడేళ్ల వరకు అమెరికాలో పనికి ఒపిటి అనుమతి
- భయాందోళనలో భారతీయ విద్యార్థులు
- చిన్న తప్పు చేసినావీసా రద్దు చేస్తున్న అధికారులు



**వాషింగ్టన్:** 'ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రెయినింగ్' (ఒపిటి) కార్యక్రమం రద్దు ఉద్దేశంతో అమెరికాలో ప్రతిపాదించిన కొత్త బిల్లు అక్కడ ఉన్న త విద్య అభ్యసిస్తున్న భారతీయ విద్యార్థుల్లో విస్తృత స్థాయిలో భ యాందోళనలు కలిగిస్తోంది. యుఎస్ విశ్వవిద్యాలయాల్లో ప్రస్తుతం మూడు లక్షల మంది భారతీయ విద్యార్థుల పేర్లు నమోదై ఉండడంతో, వారిలో అనేక మంది తమ పోస్ట్ గ్రాడ్యుయేషన్ (పిజి) అవకాశాల గురించి అనిశ్చితిని ఎదుర్కొంటున్నారు. అంతర్జాతీయ విద్యార్థులను, ముఖ్యంగా స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మాథమేటిక్స్) రంగాల్లో ఉన్నవారు పట్టభద్రులైన తరువాత మూడు సంవత్సరాల వరకు యుఎస్‌లో పని చేయడానికి ఒపిటి కార్యక్రమం అ నుమతిస్తుంది. తాత్కాలికంగా పని చేసేందుకు అధికారం ఇవ్వడం వల్ల విద్యార్థులు పారిశ్రామిక అనుభవాన్ని గడించి, విద్యా రుణాలను తిరిగి తీర్చగలగడమే కాకుండా, హెచ్1బి వీసా మార్గం ద్వారా దీర్ఘకాలిక ఉద్యోగం సంపాదించే అవకాశాలు మెరుగు అవుతాయి.

# వారికి ఉరే సరి!

- 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్ సమీపంలో రెండు పేలుళ్లు
- దిల్ సుఖ్ నగర్ బాంబు పేలుళ్లలో 18 మంది మృతి



**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్లకు పాల్పడిన నిందితులకు ఉరిశిక్షే సరైందని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు మంగళవారం తుది తీర్పు వెలువరించింది. ఎన్‌ఐఏ కోర్టు తీర్పును సమర్థించింది. పేలుళ్లకు పాల్పడి అమాయకుల ప్రాణాలు తీసిన నిందితులు అక్తర్, జియా ఉర్ రహమాన్, యాసిన్ భత్కల్, తహసీన్ అక్తర్, అజాజ్ షేక్ లకు ఉరిశిక్ష విధించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు రియాజ్ భత్కల్ ఇప్పటికీ పరారీలోనే ఉన్నాడు. 2013 ఫిబ్రవరి 21న దిల్‌సుఖ్‌నగర్ బస్టాండ్ సమీపంలో కొద్ది నిమిషాల వ్యవధిలోనే రెండు పేలుళ్లు జరిగాయి. మొదట బస్టాండ్ ఎదురుగా ఒక బాంబ్ పేలగా, అక్కడికి 150 మీటర్ల దూరంలో మరో పేలుళ్లు సంభవించింది. ఉగ్రవాదులు టిఫిన్ బాక్సులో బాంబు పెట్టి ఈ దాడికి పాల్పడ్డారు. దీంతో 18 మంది మరణించగా, మరో 130 మంది గాయపడ్డారు. ఈ కేసును దర్యాప్తు చేసిన ఎన్‌ఐఏ, ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రవాద సంస్థకు చెందిన యాసిన్ భత్కల్ ను ప్రధాన నిందితుడిగా తేల్చింది. మరో ఐదుగురు ఉగ్రవాదులకు ఈ పేలుళ్లతో సంబంధం ఉందని నిర్ధారించి వారిని కోర్టు ముందు ప్రవేశపెట్టింది.

సుదీర్ఘ విచారణ తర్వాత నిందితులు ఐదుగురికి ఎన్‌ఐఏ కోర్టు ఉరిశిక్ష విధించింది. ఈ తీర్పుపై నిందితులు హైకోర్టును ఆశ్రయించారు.

# బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే
# కాంగ్రెస్ దీక్షకు రాహుల్ వెళ్లలేదు

- జంతువధ కారకులపై కేసులు పెట్టాలి
- టూల్ కిట్ సాయంతో ఎదురుదాడి
- రేవంత్ విఫల సీఎం
- కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం
- రేవంత్ రెడ్డి కాంగ్రెస్ - బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి
- చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా?
- జూన్, జులై నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు
- టీడీపీ తర్వాత బీఆర్ఎస్ అతిపెద్ద పార్టీ
- డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ నిర్ణయాల తెలంగాణపై ప్రభావం
- కేటీఆర్ మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చిట్‌చాట్



**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో నెగెటివ్ పాలసీలు, నెగెటివ్ పాలిటిక్స్ నడుస్తున్నాయి. మాజీ సర్పంచ్ నుంచి మాజీ సీఎం వరకు కేసులెలా పెట్టాలని చూస్తున్నారు. ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంలో మేం లేము. హెచ్‌సీయూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ఏఐ అంటే అనుముల ఇంటెలిజెన్స్ అని మేము అనొచ్చు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ఏఐ వీడియోల పేరుతో తప్పించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందన్నారు.

కేసుల ఉపసంహరణ సరిపోదు.. జంతువధ కారకులపై కేసులు పెట్టాలి. సోషల్ మీడియాలో మాపై ఎదురుదాడి చేయిస్తున్నారు. భారీగా ఖర్చు చేసి టూల్ కిట్ సాయంతో ఎదురుదాడికి పాల్పడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు అసాధ్యమనే కాంగ్రెస్ దీక్షకు రాహుల్ గాంధీ వెళ్లలేదు అని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో చిట్‌చాట్ చేశారు.

రెండు జాతీయ పార్టీల జుట్టు ఢిల్లీ చేతుల్లోనే ఉంటుంది. ఒకరు చెప్పులు మోస్తే.. ఇంకొకరు బ్యాగులను మోస్తున్నారు. 16, 17 నెలలైనా మంత్రివర్గాన్ని విస్తరించుకునే పరిస్థితి లేదు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లినా ఒక్క రూపాయి కూడా రాలేదు. మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షలు చేస్తున్నారు. రేవంత్ విఫల సీఎం కాబట్టే కాంగ్రెస్ హైకమాండ్ జోక్యం చేసుకుంటుంది.

నాకు దక్కనిది ఎవరికీ దక్కకూడదని రేవంత్ ఆలోచిస్తున్నారు. కంచ గచ్చిబౌలి భూముల వెనుక వేల కోట్ల బాగోతం ఉంది. కంచ గచ్చిబౌలి భూముల వెనుక బీజేపీ ఎంపీ కూడా ఉన్నారు. వేల కోట్ల రూపాయాల బాగోతం 2,3 రోజుల్లో చెబుతా. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ ఉమ్మడి ముఖ్యమంత్రి. దేశంలోని పవర్ ఫుల్ సీఎంల్లో రేవంత్ నంబర్ వన్‌గా ఉండాలి అని కేటీఆర్ అన్నారు.

గోదావరి, కృష్ణా జలాల్లో విచ్చలవిడి జలదోపిడీ జరుగుతోంది. భూకంపం, భారీ వరద వచ్చినా మేడిగడ్డ చెక్కు చెదరలేదు. కేసీఆర్‌పై కోపంతో నీళ్లు వదిలేశారు.. పంటలు ఎండుతున్నాయి. ఆదిత్యనాథ్ దాస్‌ను సలహాదారుగా పెట్టుకున్నారు.

ఆదిత్యనాథ్ దాస్ గతంలో ఏపీ తరపున వాదించారు. ఆదిత్యనాథ్ దాస్ నియామకం ఏపీ ప్రయోజనాల కోసమా? ఏపీ, చంద్రబాబు కోసమే ఆదిత్యనాథ్‌ను నియమించారా? కృష్ణాలో అన్ని జలాశయాలు నిండాయి. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పంటలు ఎండుతున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టారిఫ్ విధానాల ప్రభావం తెలంగాణలోని ఫార్మా, ఐటీ రంగాల ఎగుమతులపై ఉంటుందని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో తెలంగాణ వృద్ధి రేటు గణనీయంగా పడిపోయిందని విమర్శించారు. రాష్ట్రంలో మద్యం ద్వారా వచ్చే ఆదాయం మినహా, మిగిలిన ఆదాయం అంతా తగ్గిపోయిందని పేర్కొన్నారు. జూన్, జులై నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో టీడీపీ తర్వాత బీఆర్ఎస్ విజయవంతంగా పాతికేళ్లు పూర్తి చేసుకుంటోందని కేటీఆర్ అన్నారు. హన్మకొండలో నిర్వహించనున్న రజతోత్సవ సభకు అనుమతి ఇవ్వాలని డీజీపీని కోరినట్లు ఆయన తెలిపారు. అలాగే, 3 వేల ఆర్టీసీ బస్సులను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరామని ఆయన అన్నారు.బీఆర్ఎస్ చరిత్రలో రజతోత్సవ సభ అతిపెద్దదిగా నిలుస్తుందని అన్నారు. డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు చేపడతామని కేటీఆర్ చెప్పారు. అక్టోబర్ నెలలో పార్టీ అధ్యక్ష ఎన్నిక ఉంటుందని ఆయన తెలిపారు. ప్రతి నెల వివిధ జిల్లాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.




## రజతోత్సవ సభలో రాజధాని సత్తా చాటుదాం

- మాజీ మంత్రి తలసాని పిలుపు
- గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ నేతల భేటీ


**హైదరాబాద్,(వార్తా వేదిక సూర్య):** పండుగ వాతావరణంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగింది.



ఈ సమావేశంలో ఎమ్మెల్సీలు సురభి వాణి దేవి, శంభీపూర్ రాజు, దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే లు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, పలు నియోజకవర్గ ఇంచార్జిలు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. ఈ నెల 27 వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అన్ని డివిజన్‌లలో పార్టీ పతాకాలను ఆవిష్కరించడం జరుగు తుందని అన్నారు. పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా అదేరోజు వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలి వెళ్లనున్నట్లు చెప్పారు. బహిరంగ సభకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేందుకు రేపటి నుండి నియోజకవర్గ స్థాయి సమావేశాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.




## ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షునిగా శ్రీనివాసాచారి



**చౌటుప్పల్, ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్, సంస్థాన్ నారాయణ పురం ఉమ్మడి మండల ఆర్టిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం చౌటుప్పల్ మండలం లోని మల్కాపురం శ్రీ ఆందోళ్ మైసమ్మ దేవాలయం ఆవరణలో అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల శ్రీరామ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొమ్ము ప్రకాష్‌ల ఆధ్వర్యంలో సమావేశమై నూతన కార్య వర్గంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం ఉమ్మడి మండల ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులుగా పోలోజు శ్రీనివాసా చారి (శ్రీరామ్‌ఆర్ట్స్, చౌటుప్పల్ ) ఉపాధ్యక్షులుగా పోతులూరాచారి, ప్రధాన కార్యదర్శిగా కొమిరె వెంకటేశం, కోశాధికారిగా గుర్రం సంతోష్ కుమార్, సహాయ కార్యదర్శిగా కుక్కల వెంకటేశం, ప్రచార కార్యదర్శిగా మందుగుల శ్రీనివాస్, సభ్యులుగా మంచాల శ్రీనివాస్, జోర్క చక్రపాణి, దోర్నాల ప్రకాష్, జిల్లా రాము, భగవంతరెడ్డి, కిషోర్, వంశీరామ్, నాగరాజు లు ఎందుక కాగా యం నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో రెండు మండలాల ఆర్టిస్టులు పాల్గొన్నారు.




## పెంచిన వంటగ్యాస్ ధరలను తగ్గించాలి

**మోత్కూరు: ఏప్రిల్ 08 (వార్త వేదిక సూర్య):** కార్పొరేట్ కంపెనీలకు రాయితీలు అందిస్తూ సంపన్నులకు మద్దతుగా వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వం ప్రజలకు వంటగ్యాస్ ధర 50 రూ.. పెంచడం ఎంతవరకు సమంజసమని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుండు వెంకట నర్సు ప్రశ్నించారు. మంగళవారం నాడు ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిఎస్టి పేరుతో పన్నుల భారం , పెరుగుతున్న నిత్యవసర ధరలతో సామాన్య ప్రజలు అల్లాడిపోతుంటే చాప కింద నీరుల కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ ధరలు పెంచి పేద ప్రజలకు మరింత భారం మోపుతుందని. ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పెంచిన వంట కేజీ ధరలను వెంటనే తగ్గించాలని వెంకట్ నర్సు డిమాండ్ చేశారు.



## ఆరెగూడెంలో గడ్డి వాము దగ్ధం

**మోత్కూరు ఏప్రిల్ 08 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో పశువుల మేత కోసం ఏర్పాటుచేసిన గడ్డివాము ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదానికి గురైంది. వివరాల్లోకి వెళితే పట్టణానికి చెందిన అన్నెపు మురళి తన పశువుల మేత కోసం ఆరెగూడెంలో బక్కా రెడ్డి బావి దగ్గర రైతుల నుంచి కొనుగోలు చేసిన గడ్డిని వాము ఏర్పాటు చేసుకున్నారు. అయితే ప్రమాదవశాత్తు ఒక్కసారిగా మంటలు లేచి భారీగా వ్యాపించాయి.



చుట్టుపక్కల ఉన్న రైతులు గడ్డిని ఆర్పే ప్రయత్నం చేయగా మంటలు అదుపులోకి రాలేకపోయింది. ఈ ఘటనపై రైతు అన్నెపు మురళి మాట్లాడుతూ గడ్డి వాము పూర్తిగా కాలిపోవడంతో సుమారుగా 15,000 రూపాయలు నష్టపోయనని తెలిపారు.

## వేమన పద్య పఠన పోటీలు

**మోత్కూరు,ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** వేమన రచించిన పద్యాలు సామాజిక చైతన్యం,లోకనీతులు, మూఢనమ్మకాలపై, స్పష్టమైన సందేహాలు ఇచ్చారని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. మంగళవారం నాడు స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణంలో జనవిజ్ఞాన వేదిక, ప్రజాభారతి సంయుక్తంగా వేమన పద్య పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోళ్ల హనుమంత్ అధ్యక్షతన జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకంగా



వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉప యుక్తమని అని అన్నారు. ఈ సందర్భంగా 3వ 4వ తరగతులకు సుమారు పదిమంది పద్యాల వరకు పఠనం చేసి ప్రతిభ చూపారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సురోజు భాస్కరాచారి ఉపాధ్యాయులు జె సౌజన్య సి. హెచ్ .జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితను కలిసిన బిఆర్ఎస్ నాయకులు శ్రీరాం శరత్ యాదవ్

**భువనగిరి,ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు శ్రీరాం శరత్ యాదవ్ మర్యాద పూర్వకంగా కలిశారు. తెలంగాణ జాగృతి విషయాలపై చర్చించినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని తెలిపారని అన్నారు.



# మాసాయిపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆలేరు,ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో పీ ఏ సి ఎస్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు..ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రామిడి రామిరెడ్డి, పిసిఎస్ డైరెక్టర్లు రైతులు ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ మాసాయిపేట నా సొంత గ్రామం లాంటిది, వ్యవసాయం చేసిన ఏ రైతు కూడా ఇబ్బంది పడకుండా ఉండాలని రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు., రైతులు అమ్మిన మూడు రోజుల్లోనే వారి ఖాతా లోకి, డబ్బులు జమ చేసే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారు ఈ ధాన్యం



కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని తెలిపారు, అలాంటి



ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర కల్పిస్తున్నామన్నారు. ఈ ప్రజా ప్రభుత్వంలో ఏ రైతు కూడా ఇబ్బంది పడద్దని రైతులకు ఈ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.

మాసాయిపేట గ్రామానికి చెరువులోకి నీరు తీసుకొని రాలేదని ప్రతిపక్షాలు చిల్లర మల్లర రాజకీయాలు చేస్తూ మద్యం మత్తులో సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని ఈ సమంజసం కాదని అన్నారు, ఎంత డబ్బు ఖర్చైనా మాసాపేట చెరువులో నింపి అ రైతుల కాళ్లు కడుగుతామని అన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలన

**- చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**- భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 08(వార్త వేదిక):** భువనగిరి పట్టణం సింగన్నగూడెంలోని ఇందిరమ్మ కాలనీలో గల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ, ఆడిషనల్ కలెక్టర్ వీరా రెడ్డి, అధికారులతో తో కలసి పరిశీలించారు. ఏమ్మెల్యే మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఇక్కడ 444 ఇండ్లు ఉన్నాయని, మంత్రితో మట్లాడి 2.55కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందన్నారు.

అన్ని మౌలిక వసతులు వాటర్ సప్లై, డ్రైనేజీ, కరెంట్ పనులు త్వరలో పనులు పూర్తి చేసి లబ్దిదారులకు అంద చేయడం జరుగు తుందన్నారు. అనంతరం భువనగిరి పట్టణం పరిధిలోని సింగన్న



గూడెం లో గల బిఆర్ అంబేద్కర్ భవనాన్ని పరిశీలించి పెండింగ్ లో ఉన్న పనులు అన్ని త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో గ్రంథాలయ




చైర్మన్ అవేజ్ చిస్తీ, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా బాబురావు, కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ధనిక, పేద అనే భేదాలు లేకుండా సన్న బియ్య పథకం అమలు

**- ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 08(వార్త వేదిక):** పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్నీ తీసుకొచ్చిందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజు భువనగిరి పట్టణం లోని తారక రామ్ నగర్ లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి,జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, లబ్దిదారులు పుష్పలత నివాసంలో సన్న బియ్యం భోజనం చేశారు. ఈ సందర్భంగా భువనగిరి శాసన సభ్యులు మాట్లాడుతూ పేద వారు సంతోషంగా కడుపు నిండా భోజనం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకం దేశంలోని ఎక్కడలేని విధంగా మన రాష్ట్రంలో మొదటి సారిగా ప్రారంభించారన్నారు. పేద, ధనిక అనే బేధాలు లేకుండా అందరికీ ఒకే రకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఒక్కో మనిషికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్క పేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించి ఆర్థికంగా ముందుకు వెళ్లాలనదే ప్రభుత్వం యొక్క ఉద్దేశం అని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద కుటుంబం అయిన పుష్పలత ఇంట్లో భువనగిరి శాసన సభ్యులతో కలిసి భోజనం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 515 రేషన్ దుకాణాల్లో 2 లక్షల 17 వేల మంది రేషన్ కార్డు లబ్ధి దారులకు ఈ సన్న బియ్యాన్ని అందించడం జరుగుతుందన్నారు. సన్న బియ్యం వచ్చాక ప్రతి పేద కుటుంబం



సంతృప్తిగా కడుపు నిండా తింటున్నామని పుష్పాలత సంతోషం వ్యక్తం చేశారన్నారు. ఇంట్లో రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యాన్ని అందించాలన్న చారిత్రాత్మక పథకానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.

సన్న బియ్యంతో పాటు ప్రభుత్వం అందిస్తోన్న అన్ని సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని, అభివృద్ధి సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభారాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, సివిల్ సప్లై మేనేజర్ శ్రీనివాస్, సివిల్ సప్లై అధికారి వనజాత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేవూరి పిచ్చమ్మకు నివాళులర్పించిన మాజీ మంత్రి హరీష్‌రావు

**మోత్కూరు ఏప్రిల్ 08 (వార్త వేదిక సూర్య):** బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు నేవూరి ధర్మేందర్ రెడ్డి మాతృమూర్తి పిచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం నాడు మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు హరీష్ రావు దాచారం గ్రామానికి వచ్చి పిచ్చమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, ఆత్మ ధైర్యంతో ముందుకు సాగాలని కుటుంబ ఓదా ర్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, పైళ్ల శేఖర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య,కూ సుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, ఓయు.జే.ఏ.సీ నేత తొట్ల స్వామి, యాదవ్, బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణ రెడ్డి, భువనగిరి .పార్లమెంట్ ఇంచార్జి క్యామ మల్లేష్ నల్లగొండ జిల్లా బి.ఆర్.ఎస్.మాజీ అధ్యక్షుడు బండ నరేందర్ రెడ్డి, మండల



బి.ఆర్.ఎస్.మోత్కూరు పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, జిల్లా సీనియర్ నాయకులు పొన్నాల వెంకటేశ్వర్లు, మహిళ విభాగం



నాయకులు ధబ్బేటి శైలజ, కట్ట ఇంద్రజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల పాలిట వరం సన్న బియ్యం పంపిణీ

**- యాస నరసింహారెడ్డి**

**చౌటుప్పల్, ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ నిరుపేదలకు వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ చౌటుప్పల్ మండల ప్రచార కార్యదర్శి యాస నరసింహారెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలోని రేషన్ దుకాణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యాస నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెల్లరేషన్ కార్డుదారులకు ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభించారన్నారు. ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు ఉచిత సన్న బియ్యం పంపిణీ చేపట్టిం దన్నారు. అన్ని రేషన్ దుకాణాలలో సన్న బియ్యం ఉచితంగా పంపిణీ జరుగుతుందని, నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాకిటి వెంకట్ రెడ్డి, పోలబోయిన ఐలయ్య, గుండెబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY








## ఎంజీఐటీలో ప్రారంభమైన రెండు రోజుల వర్క్‌షాప్

**గండిపేట్( వార్త వేదిక సూర్య):** మహాత్మగాంధీ ఇన్సిటిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో రెండు రోజుల వర్క్‌షాప్‌ను మంగళవారం ప్రారంభించారు. ఇంజనీరింగ్ సిమ్యులేషన్‌లో విద్యా పరిజ్ఞానం, ఆచరణాత్మక అనువర్తనాల మధ్య అంతరాన్ని తగ్గించడం లక్ష్యంగా ఈ నెల 8,9వ తేదీల్లో చివరి సంవత్సరం మెకానికల్ అండ్ మెకాట్రానిక్స్ విద్యార్థుల కోసం అన్‌సీస్‌పై రెండు రోజుల వర్క్‌షాప్‌ను ఆర్క్ ఇన్ఫోసొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి నిర్వహిస్తున్నారు. ఈ సెషన్‌ను ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుధాకర్‌రెడ్డి, ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ కె.శిరీషాలు ప్రారంభించారు. అన్‌సిస్ అప్లికేషన్ ఇంజనీర్ చేతన్ పాటిల్, ఆర్క్ ఇన్ఫోసొల్యూషన్స్ అన్‌సిస్ సాఫ్ట్‌వేర్ ప్రాథమిక అంశాలు, వివిధ ఇంజనీరింగ్ రంగాలలో దాని అప్లికేషన్లు, ఆచరణాత్మక శిక్షణ మాడ్యూల్‌లను వివరించారు.

## నేడు యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమం

**గండిపేట్(వార్త వేదిక సూర్య):** తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించనున్నారు. ఇబ్రహీంబాగ్‌లోని వాసవీ ఇంజనీనరింగ్ కాలేజీలో ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దాదాపు 20 ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ హాజరై దిశానిర్ధేశం చేయనున్నారు.

## బిజెఎంసి కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో



రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న నేపథ్యంలో అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి కలిగిన ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈబిసి/ఈడబ్ల్యూఎస్ వర్గాల నుంచి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మేరకు అభ్యర్థులు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం లేదా ఆహార భద్రత కార్డు, అవసరమైన మేరకు వికలాంగుల ధ్రువపత్రం, విద్యా అర్హతలు, ఏదైనా ట్రైనింగ్ పొందిన ధృవపత్రం, డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలను జత చేసి అందించాలని అన్నారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయంలో సలహాలు ఇచ్చేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారని వివరించారు. ఈ నెల 14వ తేదీన గడుగు ముగియనున్న నేపథ్యంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## సోమ జగన్నాథం గుప్తా పరమపదనంపై వాసవి క్లబ్, ఆర్యవైశ్య మహాసభ నాయకుల సంఘీభావం"

**మైలర్‌దేవ్‌పల్లి 08 ఏప్రిల్ ( వార్త నివేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ బాబుల్ రెడ్డి నగర్ మాజీ వార్డ్ మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్తా తండ్రి, సోమ జగన్నాథం గుప్తా, మంగళవారం పరమపదించారు. ఈ శోకసమయంలో, సోమ శ్రీనివాస్ గుప్తా ఇంటికి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య



మహాసభ యువజన సంఘం అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు ఆగిరు వెంకటేష్ గుప్తా, ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి అర్థం లక్ష్మయ్య గుప్తా, వాసవి క్లబ్ వి 102 ఎ గవర్నర్ డాక్టర్ సరాబు అనంతం గుప్తా, వలకొండ విజయ్ కుమార్ గుప్తా, చిగుళ్లపల్లి సత్యనారాయణ గుప్తా, ఆకుతోట రవికుమార్ గుప్తా, సంబు సత్యనారాయణ గుప్తా తదితరులు విచ్చేసి మా కుటుంబాన్ని పరామర్శించారు. వారు సోమ జగన్నాథం గుప్తా కి నివాళి అర్పించారు. ఈ శోకసమయంలో మా కుటుంబానికి వారు అందించిన సానుభూతి మరియు మద్దతు కోసం మనఃపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.

## అన్ని కాలనీల అభివృద్ధికి కృషి చేస్తా

**- బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి**



**గండిపేట్(వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని అన్ని కాలనీల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్ శాంతినగర్ ఫేస్-1 కాలనీ వాసులు మంగళవారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు ఆయనను శాలువాలతో సత్కరించి షీల్డ్‌లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంతోషిరాజిరెడ్డి, నాయకులు రాజిరెడ్డి, పి.వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సేవలను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూర్, వార్త వేదిక సూర్య ఏప్రిల్: 08**
పోషణలోపం ఏ ఊర్లో కనిపించకూడదు అనే లక్ష్యంతో పోషణ పక్వాడ అనే కార్యక్రమాన్ని మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని మడిపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏసీడీపీఓలు ఇందిరమ్మ,విజయలక్ష్మి లు పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు సంయుక్తంగా మాట్లాడుతూ.. బాల, బాలికలకు, గర్భవతులకు ముఖ్యంగా పేదవారి పిల్లలకు,పేద మహిళలకు పౌష్టికరమైన ఆహారం అంగన్వాడీల ద్వారా అందించడం జరుగుతుందని తెలుపుతూ, గర్భిణీలు బాలింతలు అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిస్తూ ఒక సాధారణ అంగన్వాడీ కేంద్రం ఒక గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను అందిస్తుందని పేర్కొన్నారు.మడిపల్లి గ్రామంలో పోషకాహార లోపంతో ఏ పిల్లవాళ్ళు కనిపించ కూడదని ఉద్దేశంతోనే పోషణ పక్షం అనే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో



సూపర్వైజర్ గౌసియా,గ్రామ సెక్రెటరీ శోభారాణి,అంగన్వాడీ టీచర్లు అరుణ,ఉదయశ్రీ,సుజాత అంగన్వాడి ఆయాలు సమ్మక్కసరిత, గర్భిణీలు బాలింతలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీలో ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ

**- బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాల్యాద్రి నాయుడు**

**గండిపేట్, (వార్త వేదిక సూర్య):**
మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాల్యాద్రి నాయుడు అన్నారు. గత రెండు రోజులుగా మున్సిపాలిటీ పరిధిలోని త్రివేణి స్కూల్ సమీపంలోని శ్రీరాంనగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రమై రోడ్లపై మురుగు ఏరులై పాడుతుండడంతో మాల్యాద్రి నాయుడు స్పందించి అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కారానికి పూనుకున్నారు. ఈ మేరకు మంగళవారం అధికారులను పిలిపించి డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఎలాంటి సమస్యనైనా



పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటానని వివరించారు. ఏ సమస్య ఎదురైనా తన దృష్టికి తేవాలని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తా..

**- కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్**



**సికింద్రాబాద్ ఏప్రిల్ 08(వార్త వేదిక సూర్య):**
స్థానిక ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి నిరంతరం కృషి చేస్తానని బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలో ఎల్.ఎన్‌నగర్ నాలా బ్లాకేజ్ పనులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ...ప్రజలకి ఏవిధంగా ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ ఎఈ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్బంగా ఆదర్శ కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో విశేష కార్యక్రమాలు

**మైలర్‌దేవ్‌పల్లి 08 ఏప్రిల్ (వార్త నివేదిక సూర్య):**
హనుమాన్ జయంతి ఉత్సవాలు ఈ సంవత్సరం రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో ఆదర్శకాలనీ, భావన ఋషి కాలనీ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించబడతాయని దేవాలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. 12వ తేదీ శనివారం ఉదయం 5 గంటలకు, శ్రీ అభయాంజనేయ స్వామి కి ప్రత్యేక అభిషేకం, పూజలు, మరియు ప్రసాదం వితరణ కార్యక్రమం జరగనుంది.

ఈ కార్యక్రమానికి ఆహ్వానించబడిన అన్ని భక్తులు విశేషంగా పాల్గొనాలని దేవాలయ కమిటీ కోరింది. శోభాయాత్ర మరియు హనుమాన్ చాలీసా పారాయణం అదనంగా, 7 గంటలకు ఆదర్శ కాలనీ, భావన ఋషి కాలనీ ప్రాంతాలలో శోభాయాత్ర నిర్వహించబడుతుంది. ఈ యాత్ర అనంతరం, సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు సేవా భారతి సహకారంతో హనుమాన్ చాలీసా పారాయణం కూడా నిర్వహించబడుతుంది. భజన కార్యక్రమాలు సాయంత్రం 8 గంటల నుండి 9 గంటల వరకు భజన కార్యక్రమం కూడా సాగుతుంది. ఈ కార్యక్రమాలు స్వామి అభయాంజనేయుని సేవలో భక్తులకు అత్యంత పవిత్రమైన అనుభవాలను అందిస్తాయని ఆశిస్తారు. ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడానికి, దేవాలయ కమిటీ ప్రతినిధులు స్థానిక



ప్రజలు మరియు భక్తులను ఘనంగా పాల్గొనాలని కోరారు. వారిది అంతకంటే మరిన్ని సంకల్పాలను కలిగి, ఈ ఉత్స వాలు మరింత వైభవంగా జరగాలని వారు అభిప్రాయ పడుతున్నారు. భక్తుల సేవలు, అభ్యుదయ సందేశాలు, మరియు మనఃస్ఫూర్తిగా పాల్గొనే ప్రజలు ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిలిపేందుకు ఎంతో కీలక పాత్ర పోషిస్తారని వారు తెలిపారు.

## హరీష్‌రావుకి ఘనంగా స్వాగతం పలికిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**వలిగొండ,ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):**
మాజీ మంత్రి, సిద్దిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్రెడ్డి,జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జీ క్యామ మల్లేష్‌తో కలిసి మోత్కూర్ మండలంలోని దాచారం గ్రామానికి వెళుతూ మంగళవారం మండల కేంద్రంలోని తొర్రూరు చౌరస్తా వద్ద చేరుకోగానే మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పుష్పగుచ్చాలు అందజేసి, పూల మాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పైళ్ల రాజవర్ధన్ రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, డాక్టర్ వల్లమాల కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి, పనుమటి మమతనరేందర్ రెడ్డి, ముద్దసాని కిరణ్ రెడ్డి, కొమిరెల్లి సంజీవరెడ్డి, కీసరి రాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అఫ్రోజ్, కొండూరి వెంకటేశం, మోటే నరసింహ, చేగూరి గోపాల్, జనార్దన్ రెడ్డి, ఆకుల వెంకన్న, ఆవుల నరసింహ, ఏనుగు అంజిరెడ్డి, అయిటిపాముల సత్యనారాయణ, ప్రభాకర్, శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రజలు సహకరించాలి

**- కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర**

**గండిపేట్, (వార్త వేదికసూర్య):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో చెత్తను మున్సిపల్ సిబ్బందికి అందజేసి సహకరించాలని కార్పొరేషన్ కమిషనర్ శరత్చంద్ర ప్రజలను కోరారు. మంగళవారం కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ జేఎన్యుఆర్ఎం కాలనీలో చెత్త సేకరణలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరు చేసి ప్రజలు అందించాలని స్థానిక ప్రజలకు సూచించారు. దీంతోపాటు కార్పొరేషన్ రహదారిపై వ్యాపారాలు కట్టుకున్న అక్రమ కట్టడాలను తొలగించారు. కార్పొరేషన్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి కార్యకలాపాలు చేసిన సహించేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ జి వెంకట్ రెడ్డి, శానిటరీ జవాన్లు నరేందర్, సుభాష్, రాము తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రజతోత్సవ సమావేశ కార్యక్రమం

**ఎల్‌బినగర్, ఏప్రిల్ 08(వార్త వేదిక సూర్య):** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం, రజతోత్సవ మహాసభల నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా శాసనసభ్యులు మరియు ముఖ్య నేతలతో కలిసి రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన సన్నాహక సమావేశం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సుధీర్ రెడ్డి, యువ నాయకులు కార్తిక్ రెడ్డి మరియు జిల్లా పార్టీ ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.

## అష్టలక్ష్మి దేవాలయంలో ఘనంగా కొనసాగుతున్న మహాలక్ష్మి యాగం

**ఎల్ బి నగర్, ఏప్రిల్ 08(వార్త వేదిక సూర్య):** ఆర్కే పురం డివిజన్ వాసవి కాలనీలో గల అష్టలక్ష్మి దేవాలయంలో మహాలక్ష్మి యాగం ఘనంగా కొనసాగుతుంది. ఈ కార్యక్రమానికి త్రిదండి రామచంద్ర రామానుజ జీయర్ స్వామి ముఖ్య అతిథిగా హాజరై ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం తీర్థగోష్టి అనంతరం వేద ఇతిహాస పురాణ స్తోత్ర దివ్య ప్రబంధ విన్నపం, చతుస్థానార్చన యజ్ఞ, కార్యక్రమాలతో ప్రారంభమై ఇష్టి



యాగశాలలో గ్రహదోష నివారణకు, ప్రత్యేకంగా కుజదోష నివారణ నిర్వహించారు. మంగళ సౌభాగ్యాల కొరకు శ్రీ లక్ష్మీనారాయణులకు శోభాయాత్ర రోజున స్త్రీమూర్తులచే ఊరేగింపుగా తేబడిన పసుపు కుంకుమలతో లక్ష కుంకుమార్చన చేసారు. ప్రధాన యాగశాలలో శ్రీమహాలక్ష్మీ యాగ నిత్య పూర్ణాహుతి అనంతరం ఇష్టి యజ్ఞ పూర్ణాహుతి కార్యక్రమం శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం
వాసవి ఆధ్యాత్మిక కేంద్రంలో లక్ష వత్తుల దీపోత్సవం జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సోమ సురేష్ కుమార్ గుప్త, ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి గంప జగన్, కోశాధికారి ఏ. అంజయ్య, వైస్ చైర్మన్ శ్రవణ్, సెక్రటరీ దాచేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాయిపల్లి గ్రామంలో ప్రజా ప్రభుత్వంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం

**ఆత్మకూరు (ఎం), ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం రేషన్ షాపుల ద్వారా పేదలకు అందిస్తామన్న సన్న బియ్యం పంపిణీ రాయిపల్లి గ్రామంలో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదేశానుసారం, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు జెట్ట ధనుంజయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్



ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం చేసి రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు, మాజీ సర్పంచ్ జెట్ట శ్రీశైలం, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరకాల అంజయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దసాని అంజయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ ఇంద్రాల స్వామి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొని సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## అక్షర స్కూల్‌లో ఘనంగా పతకాల వేడుక

**ధంతలపల్లి, వార్త వేదిక సూర్య, ఏప్రిల్:08**
స్థానిక దంతాలపల్లి అక్షర హై స్కూల్ లో జరిగినటువంటి ఐఐటీ, నీట్, ఒలంపియాడ్ పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు మెడల్స్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ ,



ప్రిన్సిపాల్ సింగరపు యాకయ్య మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు ఐఐటి విద్య గురించి మరియు భవిష్యత్ లో జరగబోయే టెక్నాలజీ మీద ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ తదితర రంగాల్లో ముందుండాలంటే ఐఐటి విద్య ప్రామాణికమణి ఆ రంగాల్లో ప్రతిభ చూపినటువంటి వ్యక్తుల గురించి సవివరంగా వివరిస్తూ విద్యార్థులతో మమేకమై అంతరంగాన్ని వారి కళ్ళ ముందు చూపించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు కూడా అద్భుతంగా ఐఐటి గురించి మాట్లాడడం మరియు ఈ వేడుక కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ టి. శ్రీధర్, సైన్స్ ఉపాధ్యాయులు రఘురాం,నగీన,మంజుల, శిరీష, అనుష మరియు పి.టి. అనిల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రజకుల సామాజిక భద్రతకై రక్షణ చట్టం చేయాలి

**రామన్నపేట, ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** రజకుల సామాజిక భద్రతకై రక్షణ చట్టం చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రామన్నపేట మండల కేంద్రంలో మండల స్థాయి సదస్సు లక్ష్మీ నరసింహ స్వామి మినీ ఫంక్షన్ హాల్ లో జరిగింది. మనసుకు ముందు మండల వ్యాప్తంగా రజకులు భారీ సంఖ్యలో చాకలి ఐలమ్మకు ర్యాలీ అనంతరం జరిగిన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆశయ మాట్లాడుతూ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబాటుకు గురైన రజకవృత్తిదారుల రక్షణ కోసం అన్నారు.

ఎకరాలుగా వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న రజకులు వెనుకబడి పేదరికంలోనే మగ్గుతున్నారని. వృత్తిలోకి అనేక కార్పొరేట్ కంపెనీలు ప్రవేశించి వేల కోట్ల రూపాయలు ఆర్జిస్తున్నాయని అన్నారు. గ్రామీణ ముఖ్య వృత్తుల్లో రజక వృత్తి ప్రధానమైనది. లాండ్రీ, వాషింగ్ మిషన్, ఐరన్ లాంటి పనులలో అదునాతన సంతరించుకుంటున్నా ప్రభుత్వాల నుండి ప్రోత్సహకం అందడం లేదన్నారు. రజకులకు జీవో 2ప్రకారం 250యూనిట్ల పథకం కింద ఇస్త్రీ చేసే వృత్తిదారులకు విద్యుత్ బకాయిలు ప్రతినిలా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దావకాన



గురుకులాలు హాస్టల్లో పోలీస్ బెటాలియన్లు వివిధ దేవస్థానాలు ప్రభుత్వ వసతి గృహాల్లో కాంట్రాక్టు రజక సొసైటీలకే ఇచ్చే విధంగా జీవో నెంబర్ 102 అమలు చేయాలన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో పొందుపరిచిన విధంగా రజక వృత్తిదారులకి వ్యక్తిగత రుణాలు 10 లక్షలు అందివ్వాలి. గ్రామాల్లో గతంలో కేటాయించినఇనాం, అసైన్మెంట్ భూములకు పట్టాలు చేయాలి. వెంటనే పాలకవర్గా నియమించి బీసీ రిజర్వేషన్లలో ఏబిసిడి వర్గీకరణ చేయాలని ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రజకులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని హాలో అన్యాక్రాంతమవుతున్న ధోబి గాట్లను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేబోయిన వెంకటేష్, జిల్లా నాయకులు బొడ్డుపల్లి లింగయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఆవనగంటి స్వామి,మండల అధ్యక్షులు కొండూరి శంకర్, నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం,పొన్న ఉప్పలయ్య, వడ్లకొండ రమేష్,బోనగిరి శ్రీను,అక్కెనపల్లి లింగయ్య,అక్కెనపల్లి సైదులు,నడిగోటి రమేష్,బాసాని దుర్గమ్మ, పొట్లచెర్వు శంకరయ్య, గంప సత్తయ్య, దావనూరు గోపాల్, నాంపల్లి బిక్షమయ్య,నడిగోటి పాండు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలను భావితరాలకు తెలియజేయాలి

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి
- నాంచారి పేట గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ కార్యక్రమం
- ఏఐసిసి పిలుపు మేరకు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగపురం మల్లేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం

**మోటకొండూరు,ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** రాజ్యాంగంపై జరుగుతున్న వివక్షతను కండిస్తు భారత రాజ్యాంగం విలువను భావి తరాలకు తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని నాంచారి పేట గ్రామంలో ఏఐసిసి పిలుపు మేరకు ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గంగపురం మల్లేష్ ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వానికి రాజ్యాంగం పై గౌరవం లేదని అన్నారు.దానికి నిదర్శనమే హా పార్టీలో ఉన్న నాయకులు గతంలో రాజ్యాంగం మారుస్తాం అని చేసిన వ్యాఖ్యలు అని అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగం విలువ దేశం అంత తెలియజేయాలి తీసుకున్న గొప్ప నిర్ణయమే ఈ కార్యక్రమం అని






తెలిపారు.ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం రాజ్యాంగ పీఠిక, గాంధీ ,అంబేద్కర్ చిత్రపటాలతో కాంగ్రెస్ శ్రేణులంత కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించి గడపగడప తిరుగుతూ రాజ్యాంగ విలువలను తెలుపుతూ, రాజ్యాంగంపై బిజెపి చేస్తున్న విష ప్రచారాలను ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు,ఆత్మకూరు పీ ఏ సి ఎస్ వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతం మోహన్ రెడ్డి, భూమండ్ల శ్రీనివాస్, ఫైళ్ల రమేష్ రెడ్డి,సినియర్ నాయకులు సత్యనారాయణ శర్మ, ఫైళ్ల విఠల్ రెడ్డి,ఫైళ్ల సుధాకర్ రెడ్డి, రేగు శ్రీనివాస్,బుగ్గ కొమురయ్య, నాంచారిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫైళ్ల రమేష్ రెడ్డి, కల్లూరి సత్యనారాయణ,బచ్చే వెంకటయ్య,గంగదరి రమేష్,ఫైళ్ల జంగారెడ్డి, గంధమల్ల గిరి, గంగదరి రాజయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు గంధమల్ల అనిల్ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ పేదల వ్యతిరేక విధానాలపై మే 20న నిర్వహిస్తున్న

# గ్రామీణ హర్తాళ్‌ను జయప్రదం చేయండి

**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపు**

**భువనగిరి, ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గ్రామీణ పేదల వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20 న నిర్వహిస్తున్న " గ్రామీణ హర్తాళ్ " ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు.

మంగళవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 4 లేబర్ కోడ్స్ అమలు చేయాలనే మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఇప్పటికే కార్మిక సంఘాలు అఖిల భారత సమ్మెకు పిలుపునిచ్చాయని ఈ సమ్మెకు అనుసంధానం చేస్తూ గ్రామీణ హర్తాళ్ కు అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు నిచ్చిందని తెలియజేశారు. కార్మిక కోడ్స్ అమలైతె గ్రామీణ పేదలు నయా బానిసలుగా దిగజారి పోతారని అన్నారు. మార్చి 27న కేంద్ర ప్రభుత్వ రూరల్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ ఉపాధికి రోజు వేతనాలు నిర్ణయిస్తూ రాష్ట్రాలకు ఉత్తర్వులు ఇచ్చిందని కానీ ఉపాధి




హామీ చట్టానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం వేతనాలు నిర్ణయించిందని అన్నారు. చట్టప్రకారం ఆయా రాష్ట్రాల కనీస వేతనాలు కంటే తక్కువ ఉండకూడదని ఉన్న కేంద్ర ప్రభుత్వం కేరళ రాష్ట్రంలో కనీస వేతనం రోజుకు రూ. 800 ఉండగా, తెలంగాణ రాష్ట్రంలో అనేక వ్యవసాయక పనులకు 400 పైగ కనీస వేతనం ఉంటుంది. మట్టిపనులకు 500 రోజు వేతనాలు ఉన్నవి. ఉపాధిహామీలో అత్యధికం మట్టి పనులే ఉంటాయని అన్నారు. దీనికి అనుగుణంగా చూస్తే రాష్ట్రంలో ఉపాది హామీలో కనీస కూలి 600 రూపాయలుండాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఉపాధిని బలహీన పరిచే ప్రయత్నం చేస్తోందని, బడ్జెట్ కోతలు, వేల కోట్లు వేతన బకాయిలు, పనులు ఇవ్వకపోవటం, రెండు పూటలా హాజరు, ఆధార్ చెల్లింపులు , 40 శాతం మిటీరియల్ కు అవకాశం కల్పించడం ద్వారా కాంట్రాక్టర్లకు మేలు చేయడం లాంటి చర్యలు చట్ట విరుద్ధం తీసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఉపాధి హామీ చట్టానికి మోదీ ప్రభుత్వమే పెద్ద శత్రువుగా మారిందని విమర్శించారు.

గ్రామీణ ధనిక వర్గం, ఆధిపత్య కులాలు ఉపాధిహామీకి వ్యతిరేకంగా ఉన్నారరని అన్నారు. మోదీ సర్కారు అంటేనే గ్రామీణ ప్రాంతాల్లో ధనిక వర్గం, ఆధిపత్య కులాల కలయికే కాబట్టి వేతనాలు పెంచకుండా బహీనపరిచి ఉపాధి హామీ చట్టం లేకుండా చేయాలని చూస్తున్నారని. ఈ కుట్రలను తిప్పి కొట్టడానికి మే 20న గ్రామీణ హర్తాళ్ లు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ పిలుపునిచ్చారు.

ఇంకా ఈసమావేశం రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు గుంటోజి శ్రీనివాస్ చారి, కూకుట్ల చొక్కాకుమారి, జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య, కొండపురం యాదగిరి, చింతకాయల నర్సింహ, మానే సాలయ్య, కొమ్ము అంజయ్య, బొమ్మకంటి లక్ష్మీనారాయణ, సిలువేరు ఎల్లయ్య, యాట బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానిక భవన నిర్మాణ కార్మికులకు అవకాశం కల్పించాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు**

**యాదగిరిగుట్ట, ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వం త్వరలో నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థానికంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులకే అవకాశం కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మంగళవారం రోజున న్యూ గుండ్లపల్లి లోని గౌడ సంఘం భవనంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం యాదగిరిగుట్ట మండల 2వ మహాసభ పబ్బాల శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గోద శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలం అయ్యాయని అయన ఆరోపించారు. పెండింగ్ లో ఉన్న క్లైయిమ్స్ విడుదల చేయడం లేదని, ఆన్లైన్లో నమోదు కోసం కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు. కార్మిక సంక్షేమ బోర్డులో జమ కావాల్సిన సెస్సు సక్రమంగా వసూలు చేయక పోవడం వల్ల కార్మిక సంక్షేమ నిధులు పెరగడం లేదని అన్నారు.





కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన కార్మిక చట్టాలు వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్ళేం కృష్ణ, బండి జంగమ్మ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, సిపిఐ మండల కార్యదర్శి కాలేపల్లి మహేందర్,సహాయ కార్యదర్శి పేరబొయిన మహేందర్, బబ్బూరి శ్రీదర్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు పెరబోయిన పెంటయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పెరబోయిన బంగారి పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ముఖ్య సలహాదారు గోరేటి రాములు గౌరవ అధ్యక్షులుగా ముఖ్యర్ల కొమురయ్య,నాగపూరి శ్రీను అధ్యక్షులు పబ్బాల శ్రీరాములు ఉపాధ్యక్షులు పిట్టల నర్సింహ్మా,వేములవాడ బాలరాజు,

ప్రదాన కార్యదర్శి గా దుద్దూరి రాజు సహాయ కార్యదర్శి గా పబ్బాల రాజు,కొలిపాక కృష్ణ కోశాధికారి పబ్బాల రమేష్ వీరితో పాటు 9 మంది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# అంత్యక్రియలకు వచ్చి అనంత లోకాలకు...



**మోత్కూరు,ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలోని ఎక్స్ రోడ్డు వద్ద సోమవారం రాత్రి తీవ విషాదం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో బోడ సోమ నర్సమ్మ ( వృద్ధురాలు) ఈనెల 6న అనారోగ్యంతో మృతి చెందింది. సోమ నర్సమ్మ అంత్యక్రియలకు సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన చెరుకు రాంబాబు( 25) అనే యువకుడు హాజరై తిరిగి రాత్రి 9:30 గంటల సమయంలో స్వగ్రామానికి బైక్ పై ప్రయాణిస్తూ పాటిమట్ల గ్రామ ఎక్స్ రోడ్డు రాగానే ఆగి ఉన్న టాటా ఏ.ఎస్ టి.ఎస్.30 టి ఏ. 2507 వాహనాన్ని వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో రాంబాబు అక్కడికక్కడే మృతి చెందాడు.

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. టాటా ఎస్. వాహనం అడ్డగూడూరు మండలం ధర్మారం గ్రామానికి చెందినదిగా గుర్తించారు. ఈ ఘటనపై బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు .







# గొర్రెల కాపరి పాక రామచంద్రు కుటుంబాన్ని ఆదుకోవాలని తహశీల్దార్‌కు వినతి

**వలిగొండ, ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** గొర్రెల కాపరి పాక రామచంద్రును ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని టేకులసోమారం గ్రామానికి చెందిన గొర్రెల కాపరి పాక రాంచంద్రు కు చెందిన గొర్రెల మందపై మార్చి 18న కుక్కలు దాడి చేసి 23 గెర్రెలు మృతి చెందాయని, ఏప్రిల్ 3న అకాల వర్షం వల్ల పిడుగు పడి పాడి గేదె మృతి చెందడంతో 3 లక్షల 50 వేల రూపాయల నష్టం జరిగిందని, ప్రభుత్వం రాంచంద్రుకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని,ప్రమాద వశాత్తు గొర్రెల కాపరి మృచెందితే 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెలాయించాలని స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొండే శ్రీశైలం, చేగూరి నర్సింహ్, సల్ల ఐలయ్య, దయ్యాల సత్తయ్య, మంటిపెల్లి వీరయ్య, దోమల సత్తయ్య, ఎరగోని జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలి

**వలిగొండ,ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో త్యాగాలు చేసిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వారికి తగు న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల జెఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగి శెట్టి కిష్టాఫర్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన ఉద్యమ



కారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులను ఝూరండ్ రాష్ట్రంలో గుర్తించినట్లుగా రాష్ట్రంలో గుర్తించి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, గత ప్రభుత్వం ఉద్యమకారులను మోసం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడి 16 నెలలు దాటిందని, నేటి వరకు ఉద్యమకారుల ఊసే లేదని, జూన్ రెండు లోపు ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం ఉద్యమకారుల జెఏసి రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సంగిశెట్టి జనార్దన్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా గంధమల్ల శ్రీనివాస్, చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులుగా ఈపూరి శేఖర్ ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసారు.ఈ కార్యక్రమంలో పబ్బు. లక్ష్మయ్య, చీమ కండ్ల శ్రీనివాస్, జోగు యాదయ్య, నరసింహ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద బాధిత కుటుంబానికి

# కుట్టు మిషన్ అందజేత

**వలిగొండ,ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన గుండు మల్లేశం రోడ్డు ప్రమాదానికి గురై వెన్నుపూస విరిగి మంచానికి పరిమితమై కుటుంబ పోషణ భారం కావడంతో అతని కుటుంబానికి కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా సభ్యుల సహకారంతో వారికి 20 వేల రూపాయల విలువ గల కుట్టు మిషన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో



సురుగు రాజేష్, రాగీరు కృష్ణయ్య, మద్దెల రాజయ్య, పలుసం స్వామీ, మహేందర్ గౌడ్, పరకాల ముత్యాలు, గుండు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## హరీష్ రావును కలిసిన

# మాజీ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావును మంగళవారం హైదరాబాదులో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి కలిశారు . ఈనెల 12న శంషాబాద్ (కె ఎల్ సి సి ) కన్వెన్షన్ హాల్‌లో జరగనున్న తన కుమార్తె మైత్రి రెడ్డి వివాహానికి హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఆయనతోపాటు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కర్నాటి రవీందర్, నాయకులు శేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు .




# ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



**రామన్నపేట,ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలంలోని మండల కేంద్రంలో శ్రీ మల్లికార్జున ఫంక్షన్ హాల్ యందు మండల టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంగళవారం మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ఈనెల 27న బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ రోజున అన్ని గ్రామాలలో పార్టీ జెండా ఆవిష్కరణ చేయాలని, అదేవిధంగా 25 సంవత్సరాలు సిల్వర్ జూబ్లీ రథోత్సవ సభ వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది.

అలాగే పార్టీ డైరీ ఆవిష్కరణ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లు బందెల రాములు, కంభంపాటి శ్రీనివాస్ ,మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మాజీ ఎంపీటీసీలు సాల్వేర్ అశోక్, వేమవరం సుధీర్ బాబు, దోమల సతీష్ ,గోరిగే నరసింహ, పున్న వెంకటేశం, ఎండి అమీర్ ,మాజీ సర్పంచులు పిట్టె కృష్ణారెడ్డి, రేఖ యాదయ్య, బందెల యాదయ్య ,జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం ,బదుల రమేష్ ,అంతటి రమేష్, మందడి సాగర్ రెడ్డి, అనుబంధ సంఘాల మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశం, కోనూరు ముత్తయ్య, జంగిలి నరసింహ, ఆవుల శ్రీధర్, పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ ,నాయకులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి ,మిరియాల మల్లేశం, లవణం రాము, బొడ్డుఅల్లయ్య, ఎండి అజాజ్, బొలుగుల కృష్ణ ,వివిధ గ్రామాల అధ్యక్షులు బండ శ్రీనివాస్ రెడ్డి, మామిళ్ళ అశోక్, పైళ్ళ ప్రతాపరెడ్డి, గర్దాస్ విక్రమ్ ,గుండాల రాంబాబు ,పున్న వెంకటేశం, బొల్లం సతీష్ ,గుండు రమేష్, జోగు సత్యనారాయణ, వర్కల రవీందర్, నాయకులు ఆవుల నరేందర్, కన్నెబోయిన వెంకటేశం, మామిళ్ల కుమార్, మోటి రవీందర్ ,కేస వీరస్వామి ,బొడ్డుపల్లి రాజు, రాస వెంకటేశ్వర్లు, రవ్వ నరసింహ ,సింగన బోయిన దశరథ, గర్దాస్ కరుణాకర్, నల్ల సైదులు, ఎడ్ల సురేష్, దాడి పెల్లి మహేష్ ,కొండగడప చింటూ ,పోలిపాక స్వామి, శివరాత్రి కుమార్ బాబు, శివగణేష్ ,మల్లయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# బిఐఎస్ క్వాలిటీ కనెక్ట్ క్యాంపెయిన్‌కు సహకరించిన అధికారులకు ధన్యవాదాలు

### - కొడారి వెంకటేష్, కంజ్యూమర్ ఆక్టివిస్ట్





**భువనగిరి, ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** బిఐఎస్ భారత ప్రభుత్వానికి చెందిన నాణ్యతా ప్రమాణాలను నిర్ధారించే సంస్థ అని, దాని పై అవగాహన పెంచుకోవాలని కంజ్యూమర్ ఆక్టివిస్ట్ కొడారి వెంకటేష్ కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో "బిఐఎస్ క్వాలిటీ కనెక్ట్ క్యాంపెయిన్" కు సహకరించిన జిల్లా అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 1947 లో అప్పటి భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ బిఐఎస్ ను ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. బిఐఎస్ యాక్ట్ -2016 , సెక్షన్ 17 ప్రకారం 679 వస్తువులపై బిఐఎస్ ధృవీకరణ తప్పనిసరిగా ఉండాలని భారత ప్రభుత్వం చట్టం చేసిందని ఆయన తెలిపారు.వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం- 2019 ప్రకారం వినియోగదారుల హక్కులకు భంగం కలగకుండా ఉండేందుకు , బిఐఎస్ కేర్ యాప్ ద్వారా వస్తువుల నాణ్యత తెలుసుకోవచ్చని ఆయన అన్నారు. నాణ్యత పై అనుమానం కలిగితే అదే యాప్ ద్వారా పిర్యాదు చేసి నష్ట పరిహారం కూడా పొందే అవకాశం ఉందని ఆయన అన్నారు. గత నెల మార్చి 27 న శంషాబాద్ ఎయిర్ పోర్టు సమీపంలోని "అమేజాన్ వేర్ హౌస్" పై బిఐఎస్ అధికారులు దాడి చేసి, బిఐఎస్ అనుమతులు లేకుండా వినియోగదారులకు విక్రయించే ప్రయత్నం చేస్తున్న సుమారు 50 లక్షల రూపాయల విలువగల వస్తువులను బిఐఎస్ సీజ్ చేశారని ఆయన అన్నారు. ప్రతి వినియోగదారుడు బిఐఎస్ పై పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకొని ఆర్దికంగా నష్టపోకుండా ఉండాలని, మన హక్కులను కాపాడుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో వినియోగదారుల వాలంటీర్లు తోట సాయి ప్రణీత్, ఆకోజు విరాట్ లు పాల్గొన్నారు.

# రాయిపల్లిలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం




**ఆత్మకూరు (ఎం),ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం),మండలం రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాయిపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జెట్ట ధనుంజయ్య ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు గౌడ్, మాజీ సర్పంచ్ జెట్ట శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పరకాల అంజయ్య గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దసాని అంజయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ ఇంద్రాల స్వామి మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా, అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, అప్రజస్వామిక నిర్ణయాలు తీసుకుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని, ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం 3వ జిల్లా మహాసభను జయప్రదం చేయండి

### - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్



**భువనగిరి,ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** ఈ నెల 15వ తేదీన మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. మంగళవారం రోజున జిల్లా కేంద్రంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్బంగా ఇమ్రాన్ మాట్లాడుతూ మీసేవ లో థంబ్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ విడుదల చేయడం లేదని, ఆన్లైన్లో నమోదు కోసం కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమస్యలు పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్మెంట్ వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఆన్లైన్ అప్డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు. మోటకొండూరు మండల కేంద్రంలో జరిగే మహాసభలో నిర్మాణ రంగ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమం రూపొందించడం జరుగుతుందని కావున జిల్లా మాసభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గనబోయిన వెంకటేష్, భవన నిర్మాణ కార్మిక సంఘ%శీ% జిల్లా అధ్యక్షులు దాసరి లక్ష్మయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, భవన నిర్మాణ మండల అధ్యక్షులు తోటకూరి రమేష్, శశి కుమార్, భాస్కర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలి

**మోత్కూరు, ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు మోత్కూరు మాజీ ఎంపీపీ దీటి సంధ్యారాణి పిలుపునిచ్చారు భా.జ.పా. 45వ,ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మోత్కూరు మండలం పొడిచేడు గ్రామంలో సంధ్యారాణి బా.జ.పా. జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ ప్రపంచంలోనే ఎక్కువ సభ్యులున్నా పార్టీ భారతీయ జనతా పార్టీ నేనని , రానున్న స్థానిక ఎన్నికలలో బా.జ.పా. గెలిపించేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మండల అధ్యక్షుడు గూదే మధుసూదన్ యాదవ్ , సీనియర్ నాయకులు సోలిపురం ఇంద్రారెడ్డి , బూత్ అధ్యక్షులు పోతరబోయిన నర్సింహ్మా, బండ నర్సింహ్మా,, బాలనర్సయ్య, సీనియర్ మండల నాయకులు షణ్ముఖ చారి నర్సింగ్ మహేష్ కుమార్ ,అభి ,అఖిల్ ,ఉమేష్ , గోపి,లింగయ్య ,కనకయ్య ,ఎస్సీ మండల అధ్యక్షులు కొంపెల్లి గణేష్, నరేష్ ,కందికట్ల అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్ట్ అశోక్ ను పరామర్శించిన తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు యండి.షానూర్ బాబా

**భువనగిరి రూరల్,ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు సుక్క అశోక్ ద్వితీయ కుమారుడు సుక్క సాయి ఇటీవల హైదరాబాద్ లో విద్యుత్ ప్రమాదాన్ని గురై మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు



మొహమ్మద్ షానూర్ బాబా మంగళవారం అశోక్ ఇంటికి వెళ్లి వారిని, కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. నిరుపేద కుటుంబానికి చెందిన జర్నలిస్ట్ అశోక్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న,జిల్లా కార్యవర్గ సభ్యులు గట్టి కొప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**వలిగొండ, ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన చలి చీమల శ్రావణ్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా మంగళవారం గ్రామానికి చెందిన డైమండ్ యూత్ సభ్యులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి 9500 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జడిగే స్వామి, పబ్బు బాలకృష్ణ, గుండెపూరి ఉపేందర్, సింగం మహేష్, గుండెపూరి సతీష్, జక్క శంకర్ రెడ్డి, చలిచీమల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మునిపంపులలో బడిబాట కార్యక్రమం

**రామన్నపేట, ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునిపంపుల గ్రామం నందు అఖిలపక్షాల ఆధ్వర్యంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. వచ్చే విద్యా సంవత్సరానికి ముందస్తుగా అడ్మిషన్లు ప్రారంభించామని



తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాల గురించి ప్రజలకి వివరించారు. ఈ కార్యక్రమంలో దేవి రెడ్డి సావిత్రమ్మ , మాజీ ఎంపీటీసీ సభ్యులు పారిజాత , సాయి భారతి సేవా సంస్థ అధ్యక్షులు మన్నె పద్మా రెడ్డి, బొడ్డుపల్లి వెంకటేశం , భాస్కర్ , ,ఏ ఏపీసీ చైర్మన్ ఏ ధనమ్మ, పిఎస్ చైర్మన్ మహేశ్వరి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి సామి, ఉపాధ్యాయ బృందం మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం, ప్రధానోపాధ్యాయులు, గ్రామ పెద్దలు గ్రామ యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి

**మోటకొండూరు,ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య):** మోటకొండూరు మండలంలోని నాంచారిపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గంగదారి హరీష్ ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడి అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకొని హరిష్ని పరామర్శించి 5000 రూ.,ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లంల సంజీవరెడ్డి. ఈ



కార్యక్రమంలో మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గంగపురం మల్లేష్,ఆత్మకూరు పీ ఏ సి ఎస్ వైస్ చైర్మన్ గంధమల్ల జహంగీర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతం మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పైళ్ల విఠల్ రెడ్డి నాంచారిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పైళ్ల రమేష్ రెడ్డి,జంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాహు, కేతువుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

### - విగ్రహాల దాత శివార్ల శ్రీనివాస్



**మోత్కూరు, ఏప్రిల్ 08 వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్‌లో గల శ్రీ సీతారాముల అభయాంజనేయ స్వామి దేవాలయ ఆవరణంలో రాహు, కేతువుల (నాగమయ్య) విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నేడు (బుధవారం) ఉదయం 9 గంటల 5ని..లకు జరుగుతుందని ఆలయ అర్చకుడు పారునంది సూరిబాబు శర్మ మంగళవారం నాడు విలేకరులకు తెలిపారు. మోత్కూరు పట్టణానికి చెందిన బీసీ రిజర్వేషన్ సాధన సమితి మండల అధ్యక్షులు శివార్ల శ్రీనివాస్ యాదవ్ రాహు, కేతువుల విగ్రహాల దాతగా ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరుగుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## రాజీవ్ యువ వికాసం నిరుద్యోగులకు వరం లాంటిది

**- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు**



**మునుగోడు, ఏప్రిల్ 08(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని మార్చి నెలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. రాజీవ్ యువ వికాసం నిరుద్యోగులకు వరం లాంటిది మునుగోడు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు అన్నారు. నిరుద్యోగులు అందరూ ఈ సద్వినియోగం చేసుకోవాలన్నారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి కులం సర్టిఫికెట్ రేషన్ కార్డ్ నంబర్ ఫోటో బ్యాంకు వివరాలు ఉంటే ఆదాయం సర్టిఫికెట్ సరిపోతుందన్నారు ఏప్రిల్ 14 చివరి తేదీ కావున ఆన్లైన్ లో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని తర్వాత స్థానిక ఎంపీడీవో ఆఫీసులో ఆన్లైన్ లో చేసిన దరఖాస్తును ఇవ్వాలని లబ్ధిదారులకు తెలియజేశారు

## సన్నబియ్యం పథకం అమలు పేదలకు వరం

**తెలంగాణ రాష్ట్ర శాసనమండలి**

**చైర్మన్ గుత్తా సుఖేందర్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 08(వార్త వేదిక సూర్య):** సన్నబియ్యం పథకం అమలు పేదలకు వరం అని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం నాడు చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో తెల్లరేషన్ కార్డు లబ్ధిదారుడైన పట్ల జనార్దన్ గారి కుటుంబ



సభ్యులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసిన సన్నబియ్యంతో వడ్డించిన అన్నం తిన్న, తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తదితరులు ఉన్నారు..

## హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిసిన బందెల శ్రీనివాస్

**మోత్కూరు, ఏప్రిల్( 08 ) (వార్త వేదిక సూర్య)**

మోత్కూరు మండలం దాచారం గ్రామంలో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి వచ్చిన మాజీ



మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావును మోత్కూరు పట్టణానికి చెందిన బి.ఆర్.ఎస్‌జిల్లా నాయకులు బందెల శ్రీనివాస్ ఆ పార్టీ నాయకులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ కార్యక్రమంలో హరీష్ రావు కలిసిన వారిలో బి.ఆర్.ఎస్ నాయకులు కురుమేటి నరేందర్, బొడ్డుపల్లి సతీష్, కోక బిక్షం, చిప్పలపల్లి నరేందర్, దాసరి నవీన్ తదితరులు ఉన్నారు.

## ఆరెగూడెంలో మృతుల కుటుంబాలకు బియ్యం అందజేత

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు యెల్లంల సంజీవరెడ్డి సహకారంతో కార్యక్రమం**

**కాంగ్రెస్ పార్టీ ఆరెగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు పేరబోయిన కార్తీక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రెండు కుటుంబాలకు బియ్యం అందజేత**

**మోటకొండూరు,ఏప్రిల్ 08(వార్త వేదిక సూర్య):** మోటకొండూరు మండలములోని అరెగూడెం గ్రామంలో కొద్దిరోజుల క్రితం మరణించిన కొల్లూరి నర్సమ్మ, కొల్లూరి నరసింహులు కుటుంబాలకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ మోటకొండూర్ మండల అధ్యక్షులు యేల్లంల సంజీవరెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పెరబోయిన కార్తీక్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కుటుంబానికి 50 కేజీల చొప్పున ఇరువురి



కుటుంబాలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పెరబోయిన కార్తీక్ ముదిరాజు,ఉపాధ్యక్షులు పెరబోయిన చంద్రయ్య, కార్యదర్శి బోల్ల వెంకటేష్, ఎన్ ఎస్ యు ఐ మండల కార్యదర్శి కొల్లూరి హరిబాబు, మాజీ సర్పంచ్ మారబోయిన బాల సిద్ధులు, మాజీ వార్డు సభ్యులు బరిగేల నరసింహులు, మారబోయిన శ్రీను,కొల్లూరి ఆంజనేయులు, గాజుల శ్రీనివాస్, పెరబొయిన శ్రీకాంత్, పేరబోయిన మహేష్ ,మారబోయిన భానుచందర్ ,తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించాలని, నల్ల బ్యాడ్జీలతో, ప్లే కార్డులతో మోకాళ్లపై కూర్చుని మాజీ సర్పంచుల నిరసన

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 8(వార్తా వేదిక సూర్య):** సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పెండింగ్ బిల్లులు చెల్లించాలని, నల్ల బ్యాడ్జీలతో ప్లే కార్డులతో మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యాలయం హైదరాబాద్ లో కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో సర్పంచులు పెండింగ్ బిళ్ళులు రాక గోస తీస్తున్నారు. సర్పంచులకు పెండింగ్ బిల్లులు చెల్లిస్తున్నాము అని,రోజు రోజు కాలయాపన చేస్తున్నారు. బిల్లులు చెల్లించకుండా కక్ష సాధింపు చర్యలు తగదన్నారు. ఈరోజు వరకు శాంతియుత మార్గంలో అనేక కార్యక్రమాలు చేసినాను ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యమంత్రి, గవర్నర్‌లను కలిసి వినతి పత్రాలు అందజేసిన ఫలితం లేక పోవడం బాధాకరం, మా యొక్క పెండింగ్ బిల్లులు ఇచ్చేవరకు ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటాం, రానున్న రోజులలో ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విదంగా ఉద్యమ కార్యాచరణ ఉంటుందని,ప్రభుత్వానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేశబొయిన మల్లయ్య , బొడ్డు నర్సింలు కార్యదర్శి, రాష్ట్ర జె ఎ సి నాయకులు సముద్రాల రమేష్, మన్నె పద్మా రెడ్డి, వై అరవింద్ రెడ్డి, ఓర్సు వెంకటేష్, మంగ నర్సింలు, తదితరులు






పాల్గొన్నారు.అనంతరం మహబూబాద్ జిల్లా కురివి మండలం కాకుల బోర్డు తండా మాజీ సర్పంచ్ గుగులోతు కౌసల్య, ఆమె భర్త గుగులోతు కిషన్ నాయక్ వయసు (50) అప్పుల బాధతో ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సందర్భంగా గన్ పార్క్ వద్ద నివాళలర్పించారు.

ఈ సందర్భంగా సర్పంచుల సంఘం జాయంట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ.. సర్పంచి అయిన నాటి నుండి ప్రభుత్వం నుంచి వచ్చిన అభివృద్ధి పనుల కోసం 30 లక్షలు అప్పులు చేసి పనులు చేశాడు. నాటికి బిల్లులు రాకపోవడంతో దానికి తోడు వ్యవసాయం కోసం చేసిన అప్పులు పెరిగిపోయాయి, అప్పులు ఇచ్చినవారి వేధింపులు భరించలేక అవమానంతో మనస్థాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.మహబూబాద్ నుండి ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఈ ఆత్మహత్య ప్రభుత్వ హత్య గానే భావిస్తున్నాం, ఇంకా ఎంతమందిని బలి తీసుకుంటారు. చనిపోతే తప్ప బిల్లులు మంజూరు చేయరా ?? ఇది ప్రజా ప్రభుత్వము కాదు ఆత్మహత్యల ప్రభుత్వము అని అన్నారు. చనిపోయిన సర్పంచ్ కుటుంబానికి ఒక కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లిస్తూ, గ్రామానికి అభివృద్ధి పని చేసిన పెండింగ్ బిల్లులు కూడా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కామ్రేడ్ కప్పల విజయ అకాల మరణం విప్లవోద్యమాలకు తీరని లోటు

**నల్లగొండ టౌన్, ఏప్రిల్ 8(వార్తా వేదిక సూర్య):** సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ ఊట్కూరు గ్రామ కమిటీ సభ్యులు, ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) జిల్లా నాయకురాలు కప్పల విజయ (47) అనారోగ్యంతో నిన్న రాత్రి అకాల మృతి చెందారు. కామ్రేడ్ కప్పల విజయ పార్థివ దేహం పై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు జ్వాలా వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి పర్చూరు ఉపేంద్ర సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఊట్కూరు గ్రామ సీనియర్ నాయకులు కామ్రేడ్ వేముల శంకర్, డిసీసీ జిల్లా ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ తదితరులు ఎర్రజెండా కప్పి పూలమాలతో నివాళులర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ మాట్లాడుతూ.. కామ్రేడ్ కప్పల విజయ వ్యవస్థ మార్పు కోసం జరిగే అనేక పోరాటాలలో పాల్గొన్నదని, దోపిడీ, పీడన, అసమానతలు లేని నూతన ప్రజా స్వామ్య విప్లవం కోసం అహర్నిశలు కృషి చేసిందని కొనియాడారు. కామ్రేడ్ యానాల మల్లారెడ్డి అందించిన స్ఫూర్తితో ప్రేరణ పొంది చిన్ననాటి నుండే విప్లవ కమ్యూనిస్టు రాజకీయాలకు ఆకర్షితు



రాలై,ఈ వ్యవస్థ మార్పు కోసం ఆయుధం పట్టుకొని అడవి ఉద్యమంలో పాల్గొన్నదని తెలిపారు. ఊటుకూరు గ్రామంలో జరిగే పోరాటాలలో అలుపెరగని శ్రమ చేసిందని అన్నారు. జీతగాళ్ల జీతాల పెంపు కోసం, కూలి రేట్ల పెంపు కోసం తన ఆట,పాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసిందని పేర్కొన్నారు. సారా మహమ్మారికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ప్రగతిశీల మహిళా సంఘం కార్యకర్తగా క్రియాశీలకంగా పాల్గొన్నదని తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తం అరుణోదయ కళాకారులతో తన ఆట,పాట ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసిందని అన్నారు. స్త్రీ,పురుష సమానత్వం కోసం ప్రగతిశీల మహిళా సంఘం చేసే పోరాటాలలో అనేకమంది మహిళలను సమీకృతం చేసిందని తెలిపారు. కామ్రేడ్ కప్పల విజయ మరణం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీకి, ప్రగతిశీల మహిళా ఉద్యమానికి, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటు తెలిపారు. దోపిడీ వర్గాలు లేని సమాజం కోసం బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మాణం చేయడమే కామ్రేడ్ విజయకు నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం గ్రామంలో కామ్రేడ్ కప్పల విజయ అంతిమయాత్రను నిర్వహించి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మాజీ జిల్లా కార్యదర్శి రాయి కృష్ణ, రైతు కూలి సంఘం నాయకులు సిలువేరు జానయ్య, బీరెడ్డి సత్తిరెడ్డి, , అంబటి వెంకటేశం, సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ గ్రామ నాయకులు బండారు వెంకన్న, నిద్రా ఎంకన్న, అంబటి నరసయ్య, ఏనుగు సత్తిరెడ్డి సాంస్కృతిక కళాకారులు వేముల పుష్ప, కప్పల వసంత, పలస నిర్మల, పి వై ఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడోజి వెంకటేశ్వర్లు, బివి చారి, ఐ ఎఫ్ టి యు నాయకులు బొంగరాల నరసింహ, జనశక్తి నాయకులు యానాల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయాలని బిజెపి డిమాండ్

**మునుగోడు ఏప్రిల్ 08(వార్త వేదిక సూర్య):** చందూర్ మండలం కొండాపురం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలనీ చేయూత,మహాలక్ష్మీ పథకాలను అమలు చేయాలనీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పాల్గొన్న భారతీయ జనతా యువమోర్చా రాష్ట్రా నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి ,బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబెర్ నకిరేకంటి లింగస్వామి గౌడ్

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అమలు కానీ హామీలను చెప్పి ప్రజలతో ఓట్లు వేయించుకొని నేడు అమలు చేయకుండా మోసం చేసిందన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీల అమలు ఒత్తిడి చేసేందుకే బిజెపి పోరాటం చేస్తుందని,ఆరు గ్యారెంటిలో ప్రధానమైన చేయూత ,మహాలక్ష్మి పథకాలను ఏడాది కాలం గడిచిపోయినా అమలు చేయలేదని తక్షణమే వాటిని అమలు చేయాలనీ కోరుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లబ్ధిదారులతో దరఖాస్తులు స్వీకరిస్తున్నా మన్నారు.ఆ దరఖాస్తులను జిల్లా కలెక్టర్ గారిని కలిసి అందజేస్తామని అన్నారు. ప్రజలు రేవంత్ రెడ్డిని గెలిపించలేదు,కేసీఆర్ ను ఓడించారు.కానీ పదినెలల్లోనే రేవంత్ ప్రజల్లో పలుచన అయ్యారు.కాంగ్రెస్ అంటేనే స్కాములమయం. సొంత మంత్రులు జైలుకు పోయిన చరిత్ర వారిది.బీహార్ వెళ్లి మమ్ముల్ని గెలిపించండని రాహుల్ గాంధీ అడుగుతున్నారు. మిమ్మల్ని గెలిపిస్తే తెలంగాణలో, హిమాచల్ ప్రదేశ్లో, కర్ణాటకలో ఏం చేస్తున్నారు. లంచం ఇస్తే తప్ప రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది.కాంగ్రెస్ ఇచ్చిన హామీల మీద, చేస్తున్న మోసాల మీద కాంగ్రెస్ నాయకులు చర్చకు సిద్ధమా



అని సవాలు చేస్తున్నామన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా మన్నారు.ఆందోళన చేస్తున్న విద్యార్థులపై ఈ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే త్వరలోనే వీరికీ కేసీఆర్ కి పట్టిన గతే పడుతుంది. యూనివర్సిటీకి వెళ్లి విద్యార్థులకు అండగా ఉంటామని రాహుల్ గాంధీ చెప్పారు.విద్యార్థులపై దాడి కాంగ్రెస్ రెండు నాల్కల ధోరణికి నిదర్శనం.ఎక్కడా అప్పు పుట్టడం లేదన్న రేవంత్ పైసల కోసం సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్ముతున్నాడు.ఇందిరమ్మ ఇచ్చింది అని చెప్పి, నిరంతరం ఇందిర జపం చేస్తూ పర్యావరణ వినాశనం చెయ్యడమే ఇందిరమ్మ రాజ్యం అన్నారు.

సన్న బియ్యం విషయంలో కిలోకు ?40 ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కలిపింది ?10 మాత్రమే కలిపి ఇస్తుందన్నారు.సన్నబియ్యం ఖర్చుభరించేది పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు.మోదీ ప్రభుత్వం కరోనా సమయం నుంచి ఉచితంగా 5 కిలోలు (అదనపు 1కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానిది.)ఏడాదికి ?10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నది మోదీ సర్కార్. సన్న బియ్యం పథకాన్ని రేషన్ షాపుల్ల దగ్గర కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులతో ప్రారంభించడం సిగ్గు చేటన్నారు.బియ్యంలో నాణ్యత లోపించిన దొడ్డు బియ్యాన్ని సన్న బియ్యంగా గ్రేడింగ్ చేసి కల్తీ బియ్యాన్ని పంపిణీ చేస్తున్నా రెవిన్యూ %ఉ% సివిల్ సప్లై అధికారులు వారిపై చర్యలు తీసుకోక వారి నుండి కమిషన్ల కోసం కుమ్మక్కై దోచుకుంటున్నారన్నారు.ప్రతి రేషన్ షాప్ దగ్గర 5కిలోలు ఇచ్చే భారత ప్రధాని శ్రీ నరేంద్రమోడీ గారి ఫ్లెక్సీ పెట్టకుండా కాంగ్రెస్ నాయకుల,కార్యకర్తల ఫోటోలు పెట్టడం సిగ్గు చేటన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బూత్ అధ్యక్షులు శ్రీ గిరి శివ కుమార్ గౌడ్ గారు ,మండల ఉపాధ్యక్షులు శ్రీ జెట్టి యాదయ్య గారు ,శ్రీ నలపరాజు యాదగిరి గారు,గ్రామ బిజెపి నాయకులు శ్రీ శిలువేరు వెంకన్న గారు ,శ్రీ ఉప్పునూతల చంద్రయ్య గారు ,శ్రీ గడ్డం సందీప్ గారు ,శ్రీ అంజయ్య గారు ,శ్రీ ఉప్పునూతల సాయి గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్నింటిని వెంటనే నెరవేర్చాలి: బీజేపీ రాష్ట్ర నాయకులు గోలి ప్రభాకర్

**చిట్యాల రూరల్, ఏప్రిల్ 8 (వార్తా వేదిక సూర్య):** 2023 డిసెంబర్ సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ప్రస్తుతం ఇస్తున్న పింఛన్ 4000/ రూ, నుండి 6000/రూ, వరకు పెంచుతామని హామీతో పాటు వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని మన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినారు. ఈసందర్బంగా బీజేపీ రాష్ట్ర నాయకులు. తెలంగాణ దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు. గోలి ప్రభాకర్ హామీల అమలు కొరకు తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో పర్యటించారు

ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ



అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తి అయింది కానీ

ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదు కావున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాంగులు అందరి చేత హామీల అమలుకు దరఖాస్తులు సేకరించి ముఖ్య మంత్రి గారికి అందచేస్తాము అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే నిర్ణయం తీసుకుని 6 వేల పింఛన్ వెంటనే ఇవ్వాలని అదే విదంగా ప్రతి వికలాంగులకు అంత్యోదయ అన్న యోజన పథకం కార్డు అందించాలని ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని డిమాండ్ చేసారు ఈ సందర్బంగా ఈ సమావేశంలో స్వచ్ఛంద సేవ సంస్థ కార్యకర్తలు గరిసే శేఖర్. రెడ్డపాక వసుమతి.వలిగొండ మేఘన. బాత రాజు మహేష్,బుస్సు నారాయణ. మారగొని భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**మోత్కూరు: ఏప్రిల్ 08 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన నూతి లింగస్వామి(38) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. లింగ స్వామి మృతి పట్ల సామాజిక సేవకులు శివాని అవార్డు గ్రహీత (బుజిలాపురం గ్రామానికి చెందిన ఆర్ఎంపి వైద్యులు ,) బి.ఆర్.ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ కోక బిక్షం మంగళవారం నాడు సంతాపం వ్యక్తం చేసి, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి,. 50 కిలోల బియ్యం అందజేసి తన మంచి మనసు చాటుకున్నారు.

ఈ సందర్భంగా బిక్షం మాట్లాడుతూ..చిన్న వయసులో లింగస్వామి మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులు



పెద్దదిక్కును కోల్పోయినట్లు అయ్యిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన లింగస్వామి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏమైనా ఉంటే వీరి కుటుంబానికి అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. నిరుపేద కుటుంబానికి చెందిన లింగస్వామి కుటుంబ సభ్యులకు బియ్యం అందజేసిన సందర్భంగా కోక భిక్షంకు లింగస్వామి కుటుంబ సభ్యులతో పాటు, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బీసు మల్లేష్, నూతి రేణుక, మన్నె వెంకటయ్య,, మన్నె బాలకృష్ణ,, జినుకల రాజు,, మన్నె కిషోర్,, బీసు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి

చౌటుప్పల్,ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య): చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాలలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి పరిశీలించారు. మండలంలోని గుండ్లబావి, పంతంగి, అంకిరెడ్డి గూడెం, స్వాములవారి లింగోటం, నేలపట్ల, మందోళ్లగూడెం గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ దామోదర్ రెడ్డి పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ధాన్యంలో రాళ్లు, పెల్లా, తాలు లేకుండా పరిశుభ్రంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి గిట్టుబాటు ధరను పొందాలన్నారు. చైర్మన్ వెంట సంఘం కార్యదర్శి వై రమేష్ ఉన్నారు.

## గీతకార్మికులకు రక్షక కిట్స్‌పై అవగాహన

చౌటుప్పల్, ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య): తెలంగాణ ప్రభుత్వం వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలంలోని స్వామివారి లింగోటం గ్రామంలో మంగళవారం గీత కార్మికులకు అప్కారి శాఖ అధికారులు కాటమయ్య రక్ష కిట్స్, రక్షణ పరికరాల గురించి ప్రాక్టికల్‌గా వివరించి గౌడన్నలచే తాటి వనంలో చెట్లు ఎక్కి చూపించడం జరిగింది, గౌడన్నలకు ప్రమాద వశాత్తు తాడు జారినా కూడా ఈ కాటమయ్య రక్షక పరికరాలు ఉపయోగించడం ద్వారా ప్రాణాలు నిలుపుకోవచ్చునని



వివరించారు. ఈ సందర్భంగా ఆప్కారి శాఖ రామన్నపేట సీఐ బాళోజి నాయక్, ఎస్ఐపి వీరయ్య, కే.అంజయ్య, ఐ పాపయ్య, బీసీ వెల్ఫేర్ శాఖ అధికారి రామారావ్‌లు స్వాములవారి లింగోటం, ఆరెగూడెం,చింతలగూడెం, పెద్ద కొండూర్, జై కేసారం, పంతంగి, దమేర, డి నాగారం, ధర్మోజీగూడెం మండల పరిధిలోని 116 మంది గీతా కార్మికులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, తాళ్ళ సింగారం మాజీ సర్పంచ్ సుర్వి నర్సింహ, మండల కాంగ్రేస్ అధ్యక్షులు బోయ దేవేందర్, గౌడ సంఘం అధ్యక్షులు ఎర్ర జంగయ్య గౌడ్, గంగాపురం గంగాధర్ గౌడ్, నరహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

### -సుల్తాన్పూర్ జేఎన్టీయూ అధ్యాపకులు

సంగారెడ్డి, ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య): రాష్ట్రంలో 12యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులకి బేసిక్ డిఏ, హెచ్ఆర్ఏ మరియు3% ఉద్యోగ భద్రత కల్పించాలని మంగళవారం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జేఎన్టీయూ సుల్తాన్పూర్ కళాశాల అధ్యాపకులు తరగతులు బహిష్కరించి, నిరసన తెలిపారు.



అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 21 వల్ల కాంటాక్ట్ అధ్యాపకుల జీవితాలు ఆగమ్య గోచరంగా ఉండటంవల్ల జీవోను వెంటనే రద్దు చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల వేతనాలు కేంద్ర ప్రభుత్వం పెంపుపై హర్షం

మోత్కూరు, ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య): ఉపాధి హామీ కూలీల వేతనాలు కేంద్ర ప్రభుత్వం పెంచడంపై భా.జ.పా మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో మంగళవారం నాడు ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీల దగ్గరికి భా.జ.పా నాయకులు వెళ్లి కేంద్ర కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఇస్తున్న రోజుకు 300



రూపాయలకు అదనంగా ఏడు రూపాయల కలిపి 307 ఇస్తుందని బా.జ పా. మండల అధ్యక్ష కార్యదర్శులు గుదే మధుసూదన్ , రాధారపు మల్లేశం లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పథకాన్ని సంవత్సరంలో వంద రోజులు పని కల్పిస్తూ గ్రామీణ పేద ప్రజలకు జీవనోపాధిగా మెరుగుపరచడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ ఉపాధి హామీ కూలీల పని దినాలు వంద రోజులు కల్పించడం ద్వారా గ్రామీణ ప్రజలు పట్టణాలకు వలస వెళ్లకుండా గణనీయంగా తగ్గిందని మధుసూదన్ , మల్లేశం లు అన్నారు. ఈ కార్యక్రమంలో భా.జ.పా నాయకులు బత్తిని సతీష్, నల్లపోగుల వెంకటేష్ మార్గం సుజాత లు పాల్గొన్నారు.

# వేసవిలో మంచినీటి ఎద్దడి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

### గ్రామస్థాయి అధికారులు తమ పనితీరును మెరుగు పరుచుకోవాలి

### తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలి

### యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి

చౌటుప్పల్,ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య): రానున్న వేసవిలో గ్రామాలలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం సాయంత్రం చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాలలోని వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శిలు, పనికి ఆహార పథకం ఫీల్డ్ అసిస్టెంట్లు, మున్సిపల్ వార్డు అధికారులతో మంచినీటి సమస్య, ఉపాధి హామీ పనులపై పిడి నాగిరెడ్డి తో కలిసి అదనపు కలెక్టర్ వీరారెడ్డి సమీక్ష నిర్వహించారు. మంచినీటి సరఫరా, మంచినీటి సమస్య, ఉపాధి హామీ పనులు తదితర విషయాలపై గ్రామాల వారిగా గ్రామస్థాయి అధికారులతో వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆదరణ కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయి



అధికారుల పనితీరు పట్ల కొంత అసంతృప్తిని వ్యక్తం చేశారు. తమ పనితీరును మెరుగు పరచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి స్కీమును, ప్రతి పనిని గ్రామస్థాయిలో పక్కాగా అమలు చేయాలని, తాము పని చేసే గ్రామానికి ఉదయం ఏడు గంటల వరకు వెళ్లి గ్రామంలోనే కాకుండా దాని పరిధిలో ఉన్న మధిర గ్రామాలు, చిన్న చిన్న గిరిజన తాండాలలోకి కూడ వెళ్లి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారం కోసం అవసరమైన చర్యలు తెలుసుకోవాలన్నారు. తాము చేసే పనులను నిబంధతతో చేయాలని, తమ విధుల నిర్వహణలో




అలసత్వం ప్రదర్శించవద్దని. అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో పిడి నాగిరెడ్డి, డిపిఓ ఆర్ సునంద, డి ఎల్ పి ఓ ప్రతాప్ నాయక్, చౌటుప్పల్ ఎంపీడీవో సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, డీ ఈ దీన్ దయాల్, చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం మండలాల పంచాయతీ అధికారులు ఊట్కూరి అంజిరెడ్డి, నరసింహారావు, వివిధ శాఖల అధికారులతో పాటు రెండు మండలాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మున్సిపల్ వార్డు అధికారులు పాల్గొన్నారు.

# స్థలం ఉండి రిజిస్ట్రేషన్ లేకపోయినా పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

**పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్‌కి వినతిపత్రం అందజేత**

భువనగిరి, ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య): భువనగిరి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాపకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం సంబంధించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కాపాడిన లబ్ధిదారుల యొక్క ఖాళీ స్థలంకు సంబంధించి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ కంపల్సరీ కలిగి ఉండాలని మున్సిపల్ కు సంబంధించిన వార్డు స్పెషల్ ఆఫీసర్ ఆన్ లైన్ చేసేటప్పుడు కావాలని చెప్పడంతో ప్రజలు అయోమయం గురవుతున్నారని యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీ వీరారెడ్డిని పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ కుమార్ 23వ వార్డు మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఖాళీ స్థలం కలిగి ఉండి సొంత ఇల్లు నిర్మించుకోలేని దుస్థితిలో ఉన్న నిరుపేదల కోసం ప్రతిష్టాపకంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు ఇందిరమ్మ ఇండ్ల పథకం 5 లక్షల రూపాయలతో పేద ప్రజలకు ఇల్లు నిర్మాణం చేయించి ఇస్తామని ప్రకటించడంతో ఇండ్లు నిరుపేదలకు కొండంత ఆశతో ఉన్నవాళ్ల పట్ల మున్సిపల్ వార్డు స్పెషల్ ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక అయినవారికి సంబంధించి వారి యొక్క స్థలానికి సంబంధించి రిజిస్ట్రేషన్



డాక్యుమెంట్లు కంపల్సరిగా ఉండాలని డాక్యుమెంట్ ఉన్న వాళ్ళని ఎంపిక చేసి ఆన్ లైన్ సిస్టం లో అప్లై చేస్తామని చెప్పడంతో ఇండ్లు లేని నిరుపేదలు అయోమయంతో మానసికంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భువనగిరి పట్టణంలో స్లం ప్రాంతాలు మరియు దళిత కాలనీలకు సంబంధించి గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామకంఠం భూములు, మరియు ప్రభుత్వం మంజూరు చేసిన భూములలో 40 సంవత్సరాల క్రితం పెంకటి ఇండ్లు ప్రభుత్వమే నిర్మాణం చేయించి అప్పటి నుండి ఇప్పటివరకు అట్టి ఇండ్లలోనే జీవనం కొనసాగిస్తూ అట్టి ఇండ్లకు సంబంధించి మున్సిపల్ నుండి ఇంటి టాక్స్ కు సంబంధించిన కాగితాలు తప్ప ఎలాంటి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు లేకపోవడంతో ఇప్పుడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేస్తామని చెప్పడంతో నిజమైన అర్హులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు లేకపోవడంతో అనేకమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ముఖ్యమంత్రి గారికి స్థానిక ఎమ్మెల్యే గారికి ప్రజలలో చెడ్డ పేరు రాకుండా నిజమైన ఖాళీ స్థలం కలిగి ఉండి ఇల్లు నిర్మాణం చేసుకోని చేసుకోలేని దుస్థితిలో ఉన్న వారిని రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు లేకపోయినా వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయించి చేయించవలసిందిగా కలెక్టర్ గారికి విన్నవించడం జరిగింది కలెక్టర్ గారు స్పందించి పట్టణంలో స్లమ్ ఏరియాలో లకు దళిత కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఖాళీ స్థలం కలిగి ఉండి ఇండ్లు లేని నిరుపేదలకు న్యాయం చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

# మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తు గడువు పెంపు

### - ప్రిన్సిపల్ బాలకృష్ణ

చౌటుప్పల్, (వార్తా వేదిక సూర్య): చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామ పరిధిలో ఉన్న తెలంగాణ మైనారిటీ గురుకుల పాఠశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం హెచ్.ఈ.సి, సీ.ఈ.సి గ్రూపుల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ బాలకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ



ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమయిందని, ఇంకా అప్లై చేయని విద్యార్థులకు చివరి అవకాశంగా ఈ నెల 30వ తేదీ వరకు ప్రభుత్వం గడువును పెంచిందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ బాలకృష్ణ తెలిపారు. మొదటగా దరఖాస్తు చేసిన మైనార్టీ విద్యార్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, అలాగే బ్యాక్ లాగ్ లో ఉన్న ఖాళీలకు కూడా అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.
ఈ మైనార్టీ గురుకుల పాఠశాలలో చదివిన విద్యార్థులు విద్య, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో మంచి ఫలితాలు సాధిస్తూ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారని, గత విద్యా సంవత్సరంలో పది, ఇంటర్‌లో 100శాతం ఫలితాలు సాధించడంతో పాటు, పూర్వ విద్యార్థులు దేశంలోని ప్రసిద్ధ విశ్వవిద్యాలయాల్లో ఉన్నత చదువులు కొనసాగిస్తున్నారని మున్సిపాల్ బాలకృష్ణ తెలిపారు. పాఠశాలలో 3 ఎకరాల్లో విస్తరించిన ప్లే గ్రౌండ్, విద్యార్థులకు ఆర్వో ప్లాంట్ ద్వారా తాగునీటి సరఫరా, 400 మందికి సరిపోయే డార్మిటరీ, ఉచిత బోధన, భోజనం వంటి సదుపాయాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు.
అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్ల బోధనతో పాటు, ఉదయం నుండి రాత్రివరకు స్టడీ హౌర్స్, టీచర్లు, కేర్ టేకర్ల పర్యవేక్షణ ఉంటుందని, ఇతర వివరాల కోసం 79950 57989 సెల్ నెంబర్ లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ బాలకృష్ణ కోరారు.

# పాఠశాల క్రీడా స్థలాన్ని కబ్జా చేస్తున్న వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి

తుర్కపల్లి,ఏప్రిల్ 08 (వార్తా వేదిక సూర్య): యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో మంగళవారం నాడు పాఠశాల క్రీడా స్థలాన్ని కబ్జా చేస్తున్న వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకుని పాఠశాల క్రీడా స్థలాన్ని కాపాడాలని కామ్రేడ్ ఎరుకల కుమార స్వామి గౌడ్ ఫౌండేషన్ చైర్మెన్ ఎరుకల వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జపాన్ దేశానికి చెందిన ఫికో బృందంలో సభ్యుడైన వేల్పు పల్లి గ్రామానికి చెందిన గుడి పాటి ఉపేందర్ రెడ్డి ఫౌండర్ గా ఉండి పాఠశాల నిర్మాణంతో పాటు విద్యార్థులు ఆడు కోవడానికి ఫికొ బృందం సహకారం తో క్రీడా స్థలాన్ని సైతం కొనుగోలు చేసి ఇవ్వడం జరిగిందని కొన్ని సంవత్సరాల నుండి ఇప్పటి వరకు విద్యార్థులు అందులోనే ఆటలు ఆడి రాష్ట్ర జిల్లా మండల



స్థాయిలో అనేక పథకాలు సాధించారని పేర్కొన్నారు ఇట్టి క్రీడా స్థలాన్ని కబ్జా చేసే ఉద్దేశంతో కంచె చేను మేసిన చందంగా ఉపేందర్ రెడ్డి అనుచరులు నిన్న జేసిబిలను తెచ్చి క్రీడా స్థలాన్ని పూర్తిగా తవ్వకాలు చేపట్టి కబ్జాకు యత్నిస్తున్నారని కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా పనులను నిలిపి వేయాలని రెవెన్యూ అధికారులు సూచించగా ఆపినట్టే ఆపి ఈరోజు అట్టి స్థలానికి దౌర్జన్యంగా కంచే వేసే పనులు చేయడం దుర్మార్గమన్నారు అధికారుల ఆదేశాలు బేఖాతర్ చేస్తూ ఆట స్థలాన్ని మళ్ళీ కబ్జా చేయాలని చూడడం మంచి పద్దతి కాదని అన్నారు పాఠశాల విద్యార్థులకు స్థలం చెందే విధంగా చర్యలు తీసుకుని కబ్జాకు యత్నిస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఆయన వెంట గ్రామస్తులు,పూర్వ విద్యార్థులు దేవరుప్పల బాలయ్య, దేవరుప్పల మల్లేశం,ఎల్లయ్య, ఎరుకల స్వామి గౌడ్,గుంటి మల్లేశం, కోడారి పరమేశ్,రామస్వామి,దాన బోయిన ప్రవీణ్,కోట కర్ణకార్, గాజె మల్లేష్,జిట్ట భిక్షపతి,సురేష్,ఆకుల మల్లయ్య,గువ్వ ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

# మృతి చెందిన కుటుంబానికి ఆపన్నహస్తం అందించిన జామచెట్లబావి కొండాపురం గ్రామస్తులు

మోత్కూరు ఏప్రిల్ 08 (వార్త వేదిక సూర్య): మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామంలో ఇటీవల నూతి లింగస్వామి (38) అనే యువకుడు అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన లింగ స్వామికి భార్య రేణుక ఇద్దరు చిన్నారులు (కుమారులు) ఉన్నారు. లింగస్వామి స్వగృహం వలిగొండ మండలం దుప్పెల్లి కాగా.. గత 10 సంవత్సరాల నుండి అత్తగారిని ఊరైన కొండాపురం గ్రామంలో అత్తగారైనా మన్నె లక్ష్మీ- వెంకటయ్య ఇంట్లో నివసిస్తున్నారు. లింగస్వామి ఆకాల మరణం ఆ కుటుంబాన్ని త్రీవ విషాదంలో నెట్టేసింది.చిన్న వయస్సులో భర్తను కోల్పోవడం, చిన్నతనంలోనే చిన్నారులు తండ్రిని కోల్పోయి కన్నీటి పర్యతమైవు తున్న ఆ కుటుంబాన్ని చూసి గ్రామస్తులు కంటతడి పెట్టారు. ఈ దయనీయ పరిస్థితిని గమనించిన జామచెట్ల బావి -కొండాపురం గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్న వాట్సాప్ గ్రూప్ ద్వారా 48,500



రూ.. మంగళవారం నాడు ఆ కుటుంబ సభ్యులకు అందజేసి.. బాసటగా నిలిచారు. పేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి బాసటగా నిలిచిన జామచెట్లబావి -కొండాపురం గ్రామస్తులను పలువురు అభినందిస్తున్నారు.



## విద్యార్థులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు వెంటనే అందించాలని వినతి

మోత్కూరు, ఏప్రిల్ 08 ( వార్త వేదిక సూర్య): కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం అప్లై చేసిన ప్రతి విద్యార్థికి తొందరగా సర్టిఫికెట్లు అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని బి.ఆర్. ఎస్.వి ఆధ్వర్యంలో మంగళ వారం నాడు తాహాశీల్దారు ఉపేందర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నాయకులు పబ్బు ప్రవీణ్, జిట్టా సాయికుమార్ , గ నగాని రాజేష్ , అన్నం దాసు విద్య సాగర్ దాసరి నరేష్, పొన్నె బోయిన మత్స్యగిరి, దాసరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల 2' మైండ్ బ్లోయింగ్ ట్రైలర్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'ఓదెల 2'లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్ లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచురల్ థ్రిల్లర్ 'ఓదెల రైల్వే స్టేషన్'కి సీక్వెల్ ఇది. ఈ చిత్రాన్ని గ్రాండ్ పాన్-ఇండియా స్థాయిలో రూపొందిస్తున్నారు, సంపత్ నంది కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్ రైటర్ గా మల్టిపుల్ రోల్స్ లో వర్క్ చేశారు.అలాగే డైరెక్షన్ సూపర్ విజన్ ని అందిస్తున్నారు. అశోక్ తేజ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్స్ పై డి. మధు నిర్మిస్తున్నారు. టీజర్, మిగతా ప్రమోషనల్ కంటెంట్ కి ఇప్పటికే అద్భుతమైన స్పందన వచ్చింది. ఈరోజు, ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ ట్రైలర్ పవర్ ఫుల్ వాయిస్‌ఓవర్‌తో ప్రారంభమవుతుంది, ఇది ఓదెల గ్రామంపై పొంచి ఉన్న ముప్పుకు సూచిస్తోంది. ఇది ఒక దుష్ట శక్తి గురించి చెబుతుంది. విధ్వంసక శక్తిని విడుదల చేయడానికి సరైన క్షణం కోసం వేచి ఉంది. చెడు శకునాలు కనిపించడం ప్రారంభించగానే, గ్రామస్తులు భయంతో మునిగిపోతారు, చీకటి నెమ్మదిగా తమ జీవితాలను ఆవరిస్తోందని గ్రహిస్తారు. పెరుగుతున్న ఈ భయం మధ్యలో ఒక నాగ సాధువు వస్తోంది. అచంచలమైన దృఢ సంకల్పంతో ఆమె చెడును ఎదుర్కోవాలని ప్రతిజ్ఞ చేస్తుంది, మంచి, చెడు శక్తుల మధ్య ఒక ఎపిక్ వార్ ని ప్రామిస్ చేస్తోంది. మేకర్స్ బిగ్ స్టొరీ ని బిగ్ స్కేల్ లో ప్రజెంట్ చేశారు. సంపత్ నంది రైటింగ్ ఎక్స్ ట్రార్డినరీ గా వుంది, అశోక్ తేజ బిగ్ కాన్వాస్ పై అద్భుతంగా ప్రజెంట్ చేశారు. కథాంశాన్ని రివిల్ చేయడంతో పాటు, ట్రైలర్ ప్రధాన పాత్రలను కూడా పరిచయం చేస్తుంది. ప్రతి పాత్రకు ప్రాముఖ్యత వుంది.



## తల్లీకొడుకుల అనుబంధంలో 'ముచ్చటగా బంధాలే'

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ అర్జున్ S/O వైజయంతి. ఈ చిత్రంలో విజయశాంతి పవర్ ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. ఈ యాక్షన్-ప్యాక్డ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఈ రెండు పాత్రలు మధ్య డైనమిక్స్ కీలకంగా వుండబోతున్నాయి. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించి ఈ చిత్రాన్ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్‌లపై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మించారు. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఫస్ట్ సింగిల్ నయాల్ది సాంగ్ హిట్ అయ్యింది. మేకర్స్ ఇప్పుడు సెకండ్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు. 'అర్జున్ S/O వైజయంతి' సెకండ్ సింగిల్ 'ముచ్చటగా బంధాలే' సాంగ్ ఏప్రిల్ 9న రిలీజ్ కానుంది. చిత్తూరు శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజ్ మైదానంలో గ్రాండ్ ఈవెంట్ లో సాంగ్ ని లాంచ్ చేయనున్నారు. మదర్ అండ్ సన్ బాండింగ్ ని బ్యూటీఫుల్ ప్రజెంట్ చేసిన సాంగ్ అనౌన్స్ మెంట్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. ప్రస్తుతం సినిమా ప్రమోషన్స్ ఫుల్ స్వింగ్ లో జరుగుతున్నాయి. శ్రీరామ నవమి సందర్భంగా స్పెషల్ ఇంటర్వ్యూ చేశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీ వండర్ ఫుల్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని హామీ ఇస్తుంది. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి బి అజనీష్ లోక్‌నాథ్ సంగీతం, రామ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్ తమ్మిరాజు, స్క్రీన్‌ప్లే శ్రీకాంత్ విస్సా. ఈ సినిమా ఏప్రిల్ 18న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్ రిలీజ్ కానుంది.



## 'జాక్' వాట్ హ్యాపెండ్



సిద్దు జొన్నలగడ్డ ఈ పేరు తెలియనివారుండరు. అందులోనూ యూత్ అయితే సిద్ధుకి ఫుల్ అడిక్ట్ అయిపోయారని చెప్పాలి. టిల్లు సిరీస్ చిత్రాల తర్వాత ఆయన అప్ కమింగ్ సినిమాలపై మూవీ లవర్స్ ఫోకస్ పడింది. అదే సమయంలో ఇప్పుడు సిద్ధు.. జాక్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్న సంగతి తెలిసిందే. ఏప్రిల్ 10వ తేదీన రిలీజ్ కానుందీ చిత్రం. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహించిన జాక్ లో బేబీ బ్యూటీ వైష్ణవి చైతన్య హీరోయిన్ గా నటించారు. అయితే ఇప్పటి వరకు మేకర్స్ రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ మంచి రెస్పాన్స్ అందుకుంది. రీసెంట్ గా ట్రైలర్ చూస్తే కూడా ఓ బజ్ క్రియేట్ అయింది. సిద్ధు, భాస్కర్ మార్క్ క్లియర్ గా కనిపించాయి. కావాల్సినంత ఫన్ ఉంది. మొన్న టిల్లు స్క్వేర్ కు ఎలాంటి బజ్ నెలకొందో మనం చూశాం. కానీ ఇప్పుడు జాక్ మూవీ విషయంలో అలాంటిదేం లేదు. ఇంకా మూవీ రిలీజ్ కు రెండు రోజులే ఉన్నాయి. ప్రస్తుతానికి జాక్ మూవీ ఫీవర్.. ఆడియన్స్ లో కనిపించడం లేదు. అయితే అందుకు కారణాలివేనని కొందరు నెటిజన్లు సోషల్ మీడియాలో విశ్లేషిస్తున్నారు. సినిమాలో పాకిస్తాన్ తీవ్రవాదులను పట్టుకునే పాయింట్ ఉన్నట్లు ట్రైలర్ ద్వారా అర్థమైంది. ఆ పాయింట్ పై ఇప్పటికే కొందరు డైరెక్టర్స్ సినిమాలు చేశారు. ఇప్పుడు భాస్కర్ కూడా అదే పాయింట్‌ను తీసుకున్నారు. కానీ దానికి తన మార్క్ ఎంటర్‌టైన్మెంట్ యాడ్ చేసి కొత్తగా మూవీ తీసినట్లు తెలుస్తోంది. అయితే ఆ విషయం ఇంకా మాస్ పీపుల్‌కు రీచ్ అవ్వలేదని నెటిజన్లు కామెంట్లు పెడుతు న్నారు. సిద్ధు గత సూపర్ హిట్ మూవీస్ డీజే టిల్లుకు నేహా శెట్టి, టిల్లు స్క్వేర్ కు అనుపమ పరమేశ్వరన్ గ్లామర్ ప్లస్ అయ్యిందని గుర్తు చేస్తున్నారు ఇప్పుడు జాక్‌లో వైష్ణవి చైతన్య గ్లామర్ అంతగా ఉన్నట్లు తెలియడం లేదని, అందుకే యూత్ లో మూవీ ఇంకా స్పీడ్‌గా రీచ్ అవ్వలేదని అభిప్రాయపడుతున్నారు.

## 'చెరసాల' అన్ని వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకునేలా ఉంటుంది



ఎస్ రాయ్ క్రియేషన్స్ బ్యానర్ మీద కథ్రి అంజమ్మ సమర్పణలో కథ్రి అంజమ్మ, షికార నిర్మాతలుగా రామ్ ప్రకాష్ గున్నం హీరోగా నటిస్తూ, తెరకెక్కించిన చిత్రం 'చెరసాల'. ఈ చిత్రంలో శ్రీజిత్, నిష్కల, రమ్య వంటి వారు నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 11న రాబోతోంది. ఈ క్రమంలో చిత్రయూనిట్ సోమవారం నాడు మీడియా ముందుకు వచ్చింది. ఈ మేరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. డైరెక్టర్, హీరో రామ్ ప్రకాష్ గున్నం మాట్లాడుతూలి .. 'మంచి కాన్సెప్ట్‌తో చెరసాల చిత్రం రాబోతోంది. కథ చెప్పిన వెంటనే నిర్మాతలు ఒప్పుకున్నారు. శ్రీజిత్, నిష్కల అద్భుతంగా నటించారు. మంచి టీం ఉంటేనే మంచి సినిమాను తీయగలుగుతాం. ఓ బంధం ఎలా ఉండాలి? రిలేషన్ షిప్‌లో ఎలా ఉండాలి? ఎలా ఉండకూడదు అనే పాయింట్‌ను చూపించాను. మంచి ఎమోషన్స్‌తో పాటుగా చక్కని వినోదం కూడా ఉంటుంది. అన్ని వర్గాల వారిని ఆకట్టుకునేలా మా చెరసాల చిత్రం ఉంటుంది. ఏప్రిల్ 11న రాబోతోన్న మా సినిమాను అందరూ చూడండి' అని అన్నారు. హీరో శ్రీజిత్ మాట్లాడుతూలి .. 'చెరసాల సినిమాను సపోర్ట్ చేసేందుకు వచ్చిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. నేను తెలుగులోనే డబ్బింగ్ చెప్పాలని ప్రయత్నించాను. కానీ అది కుదరలేదు. సినిమా అద్భుతంగా వచ్చింది. ఇంత మంచి అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. మా దర్శకుడు ఈ చిత్రంమీద నాలుగేళ్లు ఫోకస్ పెట్టాడు. మధ్యలో ఇతర ఆఫర్లు వచ్చినా కూడా మా సినిమా మీదే దృష్టి పెట్టాడు. నేను కన్నడలో ఇది వరకు సినిమాలు చేశాను. నన్ను నమ్మి మా దర్శకుడు నాకు అవకాశం ఇచ్చారు. ఇలాంటి మంచి చిత్రాలు మరిన్ని రావాలి. మా సినిమా ఏప్రిల్ 11న రాబోతోంది. అందరూ చూసి ఆదరించండి' అని అన్నారు.



## అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో భారీ చిత్రం

భారతదేశ సినీ ప్రేమికులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ అభిమానులు ఎదురుచూస్తున్న అత్యంత సన్సేషనల్ కాంబో అల్లు అర్జున్, స్టార్ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో సన్ పిక్చర్స్ సంస్థ నిర్మించనున్న అత్యంత భారీ చిత్రం, సన్సేషనల్ చిత్రం ప్రకటన అధికారికంగా వచ్చేసింది. స్టార్ డైరెక్టర్ అట్లీ ఫస్ట్ తెలుగు సినిమా ఇది. కాగా ఏప్రిల్ 8 (నేడు) ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా సన్‌పిక్చర్స్ సంస్థ ఈ భారీ ప్రకటనను ఎంతో ప్రస్టేజియస్‌గా విడుదల చేసింది. ఇండియన్ సినిమా పరిశ్రమనలొ నూతన ఉత్తేజాన్ని నింపిన ఈ భారీ ప్రాజెక్ట్‌ను ప్రముఖ ఎంటర్టైన్‌మెంట్ సంస్థ సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ సమర్పణలో పాన్ ఇండియా స్థాయిలో రూపొందనున్న అంతర్జాతీయ ప్రాజెక్ట్ ఇది. లాస్ ఏంజెల్స్‌లోని ఓ స్టూడియోలో ప్రత్యేకంగా హీరో అల్లు అర్జున్, హాలీవుడ్ టెక్నిషియన్స్, దర్శకుడు అట్లీలపై చిత్రీకరించిన ఓ ప్రత్యేక వీడియో ద్వారా ఈ అనౌన్స్‌మెంట్‌ను చేసి అందరిని సంభ్రమాశ్చర్యాలకు గురిచేశారు. ఇప్పటివరకు టైటిల్ ఖరారు కాని ఈ పాన్-ఇండియా చిత్రంతో, మూడుముఖ్యమైన సృజనాత్మక శక్తులు ఏకమవుతున్నాయి: భారీ బ్లాక్‌బస్టర్ చిత్రాల దర్శకుడు అట్లీ పుష్ప చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా అభిమానుల్ని సంపాదించి, ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు పురస్కారం పొందిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌బీ మరియు భారతదేశంలోని అగ్రగణ్య మీడియా సంస్థలలో ఒకటైన సన్ టీవీ నెట్‌వర్క్‌కు చెందిన సన్ పిక్చర్స్. ప్రస్తుతం ప్రాజెక్ట్ A22 x A6గా పిలవబడుతున్న ఈ చిత్రం, భారతీయ విలువలతో కూడిన కథనంతో కూడిన ఓ భారీ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్టైనర్‌గా ప్రేక్షకుల ముందుకు రానుంది. అంతర్జాతీయ స్థాయిలో ఆకర్షణ కలిగించేలా రూపొందించనున్న ఈ సినిమా, భావోద్వేగాలు, మాస్ యాక్షన్, పెద్ద స్కేలు నిర్మాణంతో ఓ చారిత్రక సినిమాగా నిలవనుందని చెప్పబడుతోంది.

## ఏప్రిల్ 18న 'జగమెరిగిన సత్యం'

అమృత సత్యనారాయణ క్రియేషన్స్ ప్రొడక్షన్ నెంబర్ 1 గా తెరకెక్కిన చిత్రం జగమెరిగిన సత్యం. అచ్చ విజయ భాస్కర్ నిర్మించిన ఈ చిత్రానికి తిరుపతి పాలే దర్శకత్వం వహించారు. అవినాష్ వర్మ ఆద్య రెడ్డి, నీలిమ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్ర షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పూర్తి చేసుకొని ఏప్రిల్18న థియేటర్స్ లో గ్రాండ్ గా విడుదల కాబోతోంది. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో తెలంగాణ నేపద్యంలో 1994 లో జరిగిన ఒక యదార్థ సంఘటన ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు దర్శకుడు తిరుపతి పాలే. ఖర్చుకు ఎక్కడా వెనకాడకుండా నిర్మాత అచ్చ విజయ భాస్కర్ సినిమాను గ్రాండ్ గా నిర్మించారు. సురేష్ బొబ్బిలి అందించిన ఈ చిత్ర పాటలకు మంచి స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా హీరో ఆకాష్ జగన్నాథ్ మాట్లాడుతూ... జగమెరిగిన సత్యం టైటిల్ బాగుంది. సాంగ్స్ ప్రోమోస్ బాగున్నాయి. మంచి కథ కథనాలతో వస్తోన్న ఈ సినిమా తప్పకుండా విజయం సాధించాలని కోరుకుంటున్నాను. సినిమా సక్సెస్ అయ్యి చిత్ర యూనిట్ అందరికి మంచి గుర్తింపు తెచ్చిపెట్టాలని ఆశిస్తున్నాను అన్నారు. ఏప్రిల్ 18న ఈ సినిమాను అందరూ థియేటర్స్ లో చూసి ఆదరించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**